తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ
ఆదివారం 12 జనవరి 2025
పేజీలు-21

## అది మావోల లేఖ కాదు.. గిట్టని వారి పని

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై ఆరోపణలన్నీ అవాస్తం

లేఖ రాసిందెవరో త్వరలో తేలుతుంది

జడ్చర్ల కాంగ్రెస్ నేతల విలేకర్ల సమావేశంలో వెల్లడి





### నవయుగ వైతాళికుడు సనాతన

# ధర్మ రక్షకుడు వివేకానంద

భారత దేశ సంస్కృతి పునర్ నిర్మాణ కర్త,,,,,

యువత లో దేశభక్తి ధర్మ రక్షణ అందించిన ఘనుడు,,

ప్రపంచంలో భారతీయ ధర్మాన్ని విస్తరించిన ధర్మయోగి,,,,

నేటికీ నాటికి చరిత్ర పుటలలో సజీవ సంస్కరణ కర్త,,,,

ప్రపంచ యువజనులకు మార్గదర్శకుడు,,,,

విశ్వంలోని ధృవ తారలు నేలకు దిగివచ్చి ప్రపంచం నాగరికత నైతిక విలువలు అధోగతి పడుతున్నప్పుడు అవతార పురుషుల ఈ సమాజాన్ని సన్మార్గంలో సనాతనం వైపు మళ్లించి ఎలా వచ్చారో అలానే కొద్ది కాలంలోనే అదృశ్యమవుతారు వారే విశ్వంతర సంస్కర్త మహా పురుషులవుతారు పుట్టుకతోనే తమ ప్రతిభను ప్రకటించి ప్రపంచానికి జ్ఞాన బోధ చేయడమే కాకుండా పునర్నిర్మాణ ధర్మాన్ని ముందుకు నడిపించే రతాన్ని నిర్మించి దానిని ఎల్లవేళలా సంస్కరణలు జరిగే విధంగా శాశ్విత నిర్మాణాన్ని చేపట్టే ధర్మ యోగులు మహాయోగులు ఎందరో భారతదేశాన్ని ఉద్ధరించడమే కాకుండా ఇక్కడి నుంచే జగద్గురువుగా ప్రపంచానికి దిశా నిర్దేశం చేస్తారు వారిలో ఎందరో గౌతమ బుద్ధుని మొదలుకొని ఆదిశంకరుడు అతి చిన్న వయసులోనే దేశం నలువైపులా సనాతన ధర్మ మఠాలను నిర్మించి ఇప్పటికీ - మిగతా2లో

### హుస్నాబాద్‌ను

# అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

- ప్రతి వార్డు అభివృద్ధికి 50 లక్షలు కేటాయింపు
- దాదాపు 10 సంఘాలకు 45 లక్షల చొప్పున నిధులు మంజూరు
- • గురుకులాలలో మంచి విద్య తోపాటు నాణ్యమైన ఆహారం
- మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు
- విద్యా ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు
- ఆరోగ్యానికి, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత
- ముగ్గుల పోటీలను పరిశీలించి మహిళలను అభినందించారు
- పట్టణంలోని పలు వార్డులలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్, జనవరి 11 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మున్సిపాలిటీ లోని 10, 2, 6, 14, 16వ వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణంకు వార్డుల వారీగా 50 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శనివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపనలు చేశారు. 10వ వార్డు జిఆర్ రెడ్డి కాలనీలో రోడ్ల నిర్మాణానికి ప్రత్యేకంగా 10 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పట్టణంలోని దాదాపు 10 సంఘాలకు 45 లక్షలు చొప్పున నిధులు కేటాయించామని తెలిపారు. ఓపెన్ జిమ్ ప్రారంభిస్తామని తెలిపారు. అమ్మవారి గుడి ప్రారంభం చేయాలని నేను వ్యక్తిగతంగా 50వేలు - మిగతా2లో

### రైల్వేలలో మహిళా భద్రత మరియు

## సాధికారత పరివర్తన ప్రయాణం

: దక్షిణ మధ్య రైల్వే ఐ. జి.- కమ్-పి.సి.ఎస్.సి. శ్రీమతి అరోమా సింగ్ ఠాకూర్ మరియు దక్షిణ మధ్య రైల్వే అధికారులు



చలనశీలత అనేది ప్రజల కదలికల గురించి మాత్రమే కాదుబీ ఇది సాధికారత కోసం ఒక సాధనం, హక్కులను ప్రారంభించేది మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధికి పూర్వగామి. భారతీయ రైల్వేలు రోజుకు 23 మిలియన్లకు పైగా ప్రయాణికులను రవాణా చేసే భారతదేశంలో, చలనశీలత అనేది విద్య, ఉపాధి, ఆరోగ్య సంరక్షణ మరియు సమాజ భాగస్వామ్యం వంటి అవకాశాలను పొందడాన్ని సూచిస్తుంది. ఈ విస్తారమైన నెట్‌వర్క్‌పై ఆధారపడిన లక్షలాది మంది - మిగతా2లో

# నవయుగ వైతాళికుడు సనాతన ధర్మ రక్షకుడు వివేకానంద,,,,

-మొదటిపేజీ తరువాయి

భారత దేశంలో జ్ఞాన జ్యోతిని సనాతన ధర్మాన్ని ఉజ్వలంగా ప్రకటింప చేస్తున్నారు నవయుగంలో ప్రత్యర్థ్య నాగరికతలు భారతదేశంలో పెచ్చరెల్లి యువత ఆనాటి పాలకులు ప్రాత్యాతుల ముందు మోకరిల్లి అధమ మతాల వైపు పరిగెత్తుతూ సనాతన ధర్మాన్ని భారతీయ వైదిక జ్ఞాన యోగ విధానాలను విడనాడే సమయంలో ఒక ధ్రువతారగా బెంగాల్ రాష్ట్రంలో పుణ్య దంపతులకు అధిక సంతానంలో కూడా తాను ఒకరిగా జన్మించి ఒక మహాత్ముని గురువుగా తానే ఎంచుకొని అతని నుండి పొందిన బోధను జ్ఞానముగా మలిచి భారతీయ సనాతన వైదిక యోగా శాస్త్రముల అవపాసన పట్టిన అపర పరమేశ్వరుడు గా పేరుపొందిన నరేంద్రుడు అతడే వివేకానందుడిగా భారత సంస్కృతి పునర్నిర్మాణ కర్తగా ఆసేతు హిమాచలం పర్యటించి యువతను బలహీనులు కాకండి అనుకుంటే బలవంతులుగా ఎదుగుతారని ఉద్బోధతో పాటు దేశానికి కావాల్సిన యువత ఇనుప కండరాలు ఉక్కు నరాలు తో సామాజిక ధార్మిక సనాతన యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చిన వివేకానందుడు ఒక మహాయోగి కాకుండా ఒక ప్రవక్తగా అతని మాట ఒక బ్రహ్మాస్త్రంగా ఆనాటి ప్రజలను ప్రభుత్వాలను శాసించింది ఆయన ఉద్బోధలు ఇక భారతదేశానికే కాకుండా ప్రపంచానికి అనుసరణీయ యోగంగా మారడం ఇప్పటికీ కూడా ప్రపంచంలో రామకృష్ణ మిషన్ ద్వారా అతని మార్గం అద్భుతమైన మార్గమని యుగాలు మారిన వివేకానందుని మార్గం ఆధ్యాత్మిక కథతో పాటు సామాజిక దేశభక్తి సర్వ మానవత్వ సౌభ్రాత్మక బోధనలు ఎల్లప్పుడు ఆర్చంద్ర తారార్కం కొనసాగుతూనే ఉన్నాయి కొన్ని సాగుతాయని కూడా మనం చెప్పగలం వివేకానందుని చిన్నప్పటి పేరు నరేంద్రుడు అధిక సంతానం కుటుంబంలో జన్మించి దారిద్రాన్ని కూడా అనుభవించిన ఆయన జ్ఞానాన్ని చిన్నతనం నుండే ప్రకాశించింది ఆయన ఏకసంతాగ్రహిగా ఒకేసారి చదవగానే పూర్తిగా దాన్ని మళ్ళీ చెప్పేవాడని ఆయన చరిత తెలుపుతుంది గ్రంథాలయంలో ప్రతిరోజు ఎన్నో గ్రంథాలను పుస్తకాలను అవపాసన పట్టేవాడు కానీ ఆయనకు దేవుడు ఉన్నాడని నమ్మకం ఏమాత్రం లేకపోయేది అందుకే ప్రతి వారితో వాదించేవాడు కానీ మహావిష్ణు అవతారంగా రామకృష్ణ పరమహంస అతనికి తారస పడ్డప్పుడు అలాగే వాదించాడు నీవు దేవుని చూపగలవా చూపితే నీ దగ్గర జీవితాంతం శిష్యరికం చేస్తానని అంటారు సరే నీకు చూపిస్తాను పానీ అతన్ని ఒక నదిలో నొక్కి పట్టి అలాగే ఉంచుతాడు అప్పుడు నరేంద్రుడు అమ్మో నేను చచ్చిపోతాను అన్నప్పుడు అతనిపై చావు ఏది చూపించు అంటాడు నీకు కనిపించని ఏదైనా లేవనడం తప్పని భగవంతుడు సాధన చేస్తే కనిపిస్తాడని తెలపడంతో రామకృష్ణునికి ప్రధాన శిష్యుడుగా మారడమే కాకుండా సనాతన ధర్మాన్ని పునర్ నిర్మించడానికి యువతలో దేశభక్తితో పాటు ఆధ్యాత్మికత భారత సనా ధర్మ రక్షణ కల్పించడానికి ఆయన దేశాటన చేయడంతో పాటు మహా శ్రేయుడు తిలక్కు కూడా కలిసిన అతని ద్వారా అనేక విషయాలను చర్చించాడు కానీ అదే సమయంలో అమెరికాలోని చికాగా నగరంలో సర్వమత సమ్మేళనం జరుగుతుందని అందులో పాల్గొని భారతీయ సనాతన ధర్మ ప్రచారం చేయాలని నిర్ణ ఎంచుకున్నాడు కానీ ఆ కాలంలో అమెరికా వెళ్లడం అంతా తేలిక కాదు ఎంత జ్ఞాని అయిన దరిద్రంతో పోరాడుతున్న నరేంద్రుడికి ఒక మహారాజు సాయంతో ఓడలో అమెరికా ప్రయాణమయ్యాడు ఆ సమావేశంలో చివరగా మాత్రమే వివేకానందునికి సమయం కొద్దిగా మాత్రమే కేటాయించారు కానీ ఆ కొద్ది సమయాన్ని ఆయన మాట్లాడిన మాటలకు కొన్ని గంటలు కూడా కేటాయించడం ఆయన యొక్క గంభీర ఉపన్యాసానికి ఉదాహరణ ఆయన వేదికను ఎక్కగానే ప్రపంచ సోదర సోదరీ నీలాల అంటూ మాట్లాడడంతో ఒక్కసారిగా సభలో కరతాల ధ్వనులు మిన్నంటాయి అంతేకాకుండా భారతదేశం ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కర్త అని ఉద్బోధించారు గంగా యమున హిమాలయాల గురించి అద్భుతంగా వర్ణించారు వేదాలు ఉపనిషత్తులు యోగా శాస్త్రాల గురించి విస్తారంగా వివరించారు కొన్ని గంటల వరకు కూడా అతని ఉపన్యాసాన్ని వింటూ ప్రాచత్యులు అబ్బురపడమే కాకుండా అతనికి ఘన స్వాగతాలిచ్చారు అమెరికాలో అనేకమంది వారి ఇండ్లకు ఆహ్వానించి అతనితో జ్ఞాన బోధ పొందారు ఈ విధంగా వివేకానందుడు ప్రపంచానికి జ్ఞానబోధ ధర్మబోధ అందించడం యువతకు ప్రత్యేకంగా అనేక సూచనలతో పాటు మానవ సేవే మాధవ సేవయన్ని దరిద్ర నారాయణలను ఉద్ధరించాలని యువత దేశభక్తితో పాటు వ్యాయమం చేసి వీరులుగా ధ్యానం పొంది కర్మ వీరులుగా ఎదగాలని ఉద్దేశించారు కన్యాకుమారిలో ప్రత్యేక పాదములు నిర్వహించారు 38 సంవత్సరాల వయసులో సముద్రం మధ్యలో ధ్యానాన్ని నిర్వహిస్తూ పరమాత్మలో ఐక్యమయ్యారు ఆయన జన్మదినాన్ని యువజన ఉత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించి అనేక యువజన కార్యక్రమాలను చేపట్టడానికి వివేకానందుని బోధనలు మార్గాన్ని అనుసరించమని అంతరించాలని ప్రకటించింది

# రైల్వేలలో మహిళా భద్రత మరియు సాధికారత పరివర్తన ప్రయాణం

-మొదటిపేజీ తరువాయి

మహిళలకు, సురక్షితమైన చలనశీలత అనేది ప్రాథమిక హక్కు మరియు సాధికారత సాధనం.చలనశీలత ఆర్థిక కార్యకలాపాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచుతుంది, తద్వారా జి.డి.పి వృద్ధికి దోహదపడుతుంది. మెకిన్సే గ్లోబల్ ఇన్స్టిట్యూట్ హైలైట్ చేసినట్లుగా, భారతదేశ శ్రామిక శక్తిలో లింగ అంతరాన్ని తగ్గించడం వలన 2025 నాటికి జి.డి.పికి %వి%770 బిలియన్లు జోడించబడతాయి. ఈ పరివర్తనలో భారతీయ రైల్వేలు మరియు రైల్వే రక్షణ దళం (ఆర్.పి.ఎఫ్) కీలక పాత్ర పోషించాయి, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ చేరిక మరియు సాధికారతను పెంపొందించే చొరవలను రూపొందిస్తున్నాయి.

ప్రయాణీకుల–కేంద్రీకృత కార్యక్రమాలు%అ%) ఆపరేషన్ మేరి సహేలి : ఆపరేషన్ మేరీ సహేలీ ఆర్.పి.ఎఫ్ ప్రయత్నాలలో ముందంజలో ఉంది. ఇది మహిళా ప్రయాణీకుల భద్రతకు, ప్రత్యేకించి ఒంటరిగా, పిల్లలతో లేదా సంరక్షకులుగా ప్రయాణించే వారి భద్రత కోసం 2020లో ప్రారంభించబడింది. 249 అంకితమైన మేరి సహేలీ బృందాలు ప్రతిరోజూ జాతీయంగా సుమారు 500 రైళ్లకు హాజరవుతున్నాయి మరియు ఈ మహిళా ఆర్.పి.ఎఫ్ సిబ్బంది రోజుకు సుమారు 13000 మంది మహిళా ప్రయాణీకులతో వారి ప్రయాణం ప్రారంభం నుండి చివరి వరకు సంప్రదింపులు జరుపుతున్నారు, ప్రయాణంలో సంప్రదింపులు జరుపుతు గమ్యస్థానంలో వారి సురక్షిత డీబోర్డింగ్ను నిర్ధారిస్తారు. ఆపరేషన్ మేరీ సహేలీ మహిళా నమ్మకాన్ని పెంపొందించడం మరియు నిరంతర మద్దతు అందించడం ద్వారా, లెక్కలేనన్ని మహిళలకు ప్రయాణ అనుభవాన్ని మంచిగా మార్చి, వారి మానసిక భారాన్ని తగ్గించి, వారి విశ్వాసాన్ని పెంచారు.

ప్రత్యేక మహిళా భద్రతా బృందాలు: ప్రయాణీకుల–కేంద్రీకృత కార్యక్రమాలకు అతీతంగా, ఆర్.పి.ఎఫ్ జోన్ల అంతటా ప్రత్యేక మహిళల నేతృత్వంలోని భద్రతా బృందాలను ఏర్పాటు చేసింది. ఉదాహరణకు, దక్షిణ మధ్య రైల్వేలో శక్తి బృందాలు, నార్త్ వెస్టర్న్ రైల్వేలోని దుర్గా వాహిని బృందాలు, పెట్రోల్ ప్లాట్ఫారమ్లు, రైళ్లు మరియు అధిక–ప్రమాదకర ప్రాంతాలలో గస్తీ, సంఘటనలకు వేగంగా స్పందిస్తూ మరియు మహిళా ప్రయాణీకులలో కనిపించే భద్రతా భావాన్ని పెంపొందించాయి. ఆపరేషన్ మాతృశక్తి %-% రైలు ప్రయాణాలలో ప్రసవ వేదనకు గురైన గర్భిణీ స్త్రీలకు సహాయం చేయడానికి ఆర్.పి.ఎఫ్ మహిళా సిబ్బంది తమ విధికి మించి కృషి చేస్తున్నారు. 2024 సంవత్సరంలోనే, రైళ్లు మరియు రైల్వే ప్రాంతాలలో 174 ప్రసవాలకు ఆర్.పి.ఎఫ్ మహిళా సిబ్బంది సహాయం చేశారు.





%అఆ%) ఆపరేషన్ నాన్హే ఫారిష్టే %-% రైల్వేపరిసరాలలో ఉన్న సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలను రక్షించడానికి ఒక తీవ్రమైన డ్రైవ్ ప్రారంభించబడింది. 2024 సంవత్సరంలో, ఈ ఆపరేషన్ కింద, 4528 మంది బాలికలను ఆర్.పి.ఎఫ్ రక్షించింది.

%ఇ%) ఆపరేషన్ డిగ్నిటీ – సంరక్షణ మరియు రక్షణ అవసరమైన మహిళలతో సహా పెద్దలను రక్షించడంలో ఆర్.పి.ఎఫ్ సిబ్బంది కూడా కీలక పాత్ర పోషిస్తారు. ఈ వ్యక్తులు ఇంటినుంచి పారిపోయినవారు, వదిలివేయబడినవారు, మాదకద్రవ్యాల బానిసలు, నిరాశ్రయులు లేదా వైద్య సహాయం అవసరమైనవారు కావచ్చు. 2024 లో, దాదాపు 1607 మంది మహిళలు/బాలికలు రక్షించబడ్డారు.

%ఇఅ%) మిషన్ జీవన్ రక్ష – 2024 సంవత్సరంలో ఈ మిషన్ కింద మొత్తం 1043 మంది మహిళలు/బాలికల ప్రాణాలను మృత్యువు కోరల నుండి రక్షించడంలో ఆర్.పి.ఎఫ్ సిబ్బంది కీలక పాత్ర పోషించారు.

%ఇఅఅ%) మిక్స్డ్ ఎస్కార్ట్ – ఆర్.పి.ఎఫ్ సిబ్బంది ప్రతిరోజూ దాదాపు 1800 రైళ్లకు ఎస్కార్ట్ సేవలను అందిస్తుంది. ఇందులో మిశ్రమ ఎస్కార్ట్ బృందాలు కూడా ఉన్నాయి. మహిళా ఆర్.పి.ఎఫ్ సిబ్బంది రైలు ప్రయాణాలలో ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడానికి పురుష సహోద్యోగులతో కలిసి ఎస్కార్ట్ సేవలను అందిస్తారు. ఈ మిశ్రమ ఎస్కార్ట్ బృందాలను సుదూర మరియు అధిక సాంద్రత కలిగిన రైళ్లలో మోహరించి, ప్రయాణీకులలో, ముఖ్యంగా మహిళల్లో భద్రతా భావాన్ని పెంపొందిస్తూ నేరాలకు కనిపించే ప్రతిబంధకంగా నిలుస్తారు. ఎస్కార్ట్ డ్యూటీలలో మహిళా సిబ్బందిని చేర్చుకోవడం వల్ల కార్యాచరణ ప్రభావాన్ని పెంచుతుంది మరియు ప్రయాణీకుల విశ్వాసాన్ని పెంచుతుంది, లింగ–సున్నితమైన భద్రతా వాతావరణాన్ని సృష్టించడంలో ఆర్.పి.ఎఫ్ యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది. మిషన్ మహిళలో భాగంగా . సురక్ష , 2024లో, మహిళా ప్రయాణీకులలో మెరుగైన భద్రతా భావాన్ని నిర్ధారించడానికి రైల్వే చట్టం ఆర్.పి.ఎఫ్ కింద మహిళల కోసం ప్రత్యేకించబడిన కంపార్ట్మెంట్లలో ప్రయాణించే సుమారు లక్ష మంది పురుషులపై విచారణ జరిగింది.

ఆపరేషన్ ఆహత్: మానవ అక్రమ రవాణాను ఎదుర్కోవడం

మానవ అక్రమ రవాణా, మానవ హక్కుల యొక్క తీవ్ర ఉల్లంఘన, మహిళలు మరియు పిల్లలపై అసమానంగా ప్రభావితం చేస్తుంది. భారతీయ రైల్వే, దాని విస్తారమైన నెట్వర్క్ కారణంగా, తరచుగా ట్రాఫికర్లకు రవాణా కేంద్రంగా మారుతుంది. దీనిని పరిష్కరించడానికి, ఆర్.పి.ఎఫ్ ట్రాఫికింగ్ నెట్వర్క్లను లక్ష్యంగా చేసుకుని మరియు బాధితులను రక్షించే ఆపరేషన్ ఆహత్ ( హ్యూమన్ ట్రాఫికింగ్కి వ్యతిరేకంగా చర్య) ప్రారంభించింది . 2023లో మాత్రమే, ఆర్.పి.ఎఫ్ వంద మందికి పైగా మహిళలను రక్షించింది మరియు అనేక అక్రమ రవాణా కార్యకలాపాలను అణిచివేసింది .

## సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి.

**-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి.**



**మోమిన్ పేట. జనవరి 11 (ప్రజా జ్యోతి)**

మోమిన్ పేట మండల కేంద్రంలోని దుర్గం చెరువు గ్రామంలో గ్రామ అభివృద్ధిలో భాగంగా గౌరవ స్పీకర్ శాసనసభపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున గడ్డం ప్రసాద్ కుమార్ ను గెలిపించినందుకు తమకు సిసి రోడ్డు మంజూరు చేసినట్లు తెలిపారు కొన్ని రోజుల క్రితమే త్రాగు నీటికొరకు బోర్ వేయించడం జరిగిందని ఇంకా మన గ్రామానికి ఏమన్నా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకు రండి వాటిని సాధ్యమైనంతవరకు ప్రసాద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించటానికి కృషి చేస్తానని తెలియజేశారు ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత మీ ఊరికి రోడ్డు పనులు వేయిస్తానని మహేందర్ రెడ్డి గారు మాట ఇచ్చారు ఇచ్చిన మాటను ఇప్పుడు నిలబెట్టుకున్నారు అని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ పటేల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంటు వెంకటేశం జంగన్న పి.నర్సింలు సత్యనారాయణ గౌడ్ డాక్టర్, ఫక్రుద్దీన్ , రాజ్ పటేల్ మొగులు లాలు జనార్ధన్ కారోబార్ శ్రీనివాస్, తదితర నాయకులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ జన్మదిన వేడుకలు.



**మోమిన్ పేట్ జనవరి 11 (ప్రజా జ్యోతి)**

మోమిన్ పెట్ శనివారం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల సిరాజుద్దీన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్జరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం శ్రమించిన వ్యక్తి మన సిరాజుద్దీన్ అని తెలిపారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గంజాయికి బానిసలు అవుతున్న యువత

**-ఇద్దరు వ్యక్తుల నుండి 100 గ్రాముల గంజాయి స్వాధీనం**
**-కేసు నమోదుచేసి రిమాండ్ కుతరలించిన ఎక్సైజ్ పోలీసులు**
**-వివరాలు వెల్లడించిన ఎక్సైస్ సీఐ బాలగంగాధర్**



**తాండూర్ జనవరి11 ప్రజా జ్యోతి :**

గంజాయికి బానిసలుగా మారుతున్న యువతపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఉక్కు పదము మోపారు. తాండూర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో గంజాయిని సేవిస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ విజయభాస్కర్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ ఏఈఎస్ శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ (ఎస్ హెచ్ఓ) సీఐ బాలగంగాధర్ నేతృత్వంలో తాండూర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల వద్ద ప్రత్యేక నిఘా పెట్టి పరిశీలించగా ఇద్దరు వ్యక్తులు గంజాయి విక్రయిస్తున్నారన్న నమ్మదగ్గ సమాచారంతో పార్కింగ్ పరిసర ప్రాంతాల్లో సోదలు నిర్వహిస్తుండగా అక్కడ ముగ్గురు వ్యక్తులలో యుగేందర్, కార్తీక్,ఎండీ . సమీర్ లను తనిఖీ చేయగా జేబులోని తెల్లటి కవర్లో సుమారు 100 గ్రాముల గంజాయి లభించిందని పేర్కొన్నారు. అట్టి వ్యక్తులు గంజాయిని విక్రయించుట సేవించుట నేరమని తెలిపి అదుపులోకి తీసుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని చెప్పారు. అదేవిదంగా గంజాయిని సేవించిన యువకుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి సేవించుటలో ఉన్న ప్రమాదాలను వివరించడం జరిగిందని తెలిపారు. ఇట్టి సోదాలలో ఎక్సైజ్ శాఖ ఎస్సైలు నిజాముద్దీన్, రవికుమార్, సిబ్బంది భీమయ్య రవి కిషోర్ రమేష్ సతీష్ పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీల్లో సత్తా చాటిన పల్లెటూరి క్రీడాకారులు

**-అభినందించిన తాండూర్ ఎమ్మెల్యే బిఎంఆర్**

**తాండూర్ జనవరి 11 ప్రజా జ్యోతి:**



తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విద్యార్థుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఎమ్మెల్యే బీఎంఆర్ కప్ క్రీడా పోటీలలో తాండూరు మండలం మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్ పోటీలలో తృతీయ బహుమతిని సొంతం చేసుకున్నారు. తాండూరు పట్టణ శివారులోని గౌతమి మోడల్ స్కూల్ లో శనివారం రోజు వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తాండూరు మండలం మల్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్యే బిఎంఆర్ కప్ పోటీలలో భాగంగా వాలీబాల్ క్రీడా పోటీలలో తృతీయ బహుమతి సొంతం చేసుకోవడంతో విద్యార్థులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్యనాథ్, మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీలలో విద్యార్థులు తృతీయ బహుమతి పొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతోమండలానికి చెందిన పలు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# విద్యతోపాటు విద్యార్థులు క్రీడాలలో రాణించాలి

**-క్రీడాకారుల అభివృద్ధి కోసం సంపూర్ణ సహకారం అందిస్తా**
**-విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే బిఎంఆర్**
**-తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**




**తాండూర్ జనవరి 11 ప్రజా జ్యోతి:**

తాండూర్ నియోజకవర్గస్థాయిలో జరిగిన ఎమ్మెల్యే బిఎంఆర్ కప్ క్రీడా పోటీలు శనివారం రోజు ప్రశాంతంగా ముగిసాయి. తాండూరు పట్టణ శివారులోని గౌతమి మోడల్ స్కూల్ లో జరిగిన ఎమ్మెల్యే బీఎంఆర్ కప్ 2025 టోర్నమెంట్ చివరి రోజు (ఫైనల్స్) ను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్వయంగా వీక్షించి, అనంతరం విజేతలకు ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకనుంచి ప్రతి ఏటా తాండూర్ నియోజక వర్గస్థాయి ఎమ్మెల్యే బిఎంఆర్ కప్ క్రీడా పోటీలు ఎన్నడు లేని విదంగా జరిగాయని చెప్పారు. వివిధ విభాగాలలో విజేతలగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు అలాగే , ప్రైవేట్ పాఠశాల నుంచి 191 టీంలలో 2,100 మంది క్రీడాకారులు పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.క్రీడలలో గెలుపు, ఓటమి అనేది సహజమని ఓటమి నుండి నేర్చుకోవాల్సింది చాలా ఉందనేది ప్రతి ఒక్కరు కూడ గ్రహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎవరు గెలిచినా, ఓడినా కూడ స్నేహపూరితమైన ఆటలు ఆడాలని, విద్యార్థులకు సూచించారు. మెరుగుపరుచుకోవడం ఎలాగో నేర్చుకుంటే మంచిదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా యుక్త వయసు వచ్చిన యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా, మంచి అలవాట్లను అలవర్చుకొని తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. టోర్నమెంట్ కు అన్ని విధాలుగా సహకరించి విజయ వంతం చేసిన వ్యాయామ ఉపా ధ్యాయులకు, గౌతమి మోడల్ స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేకంగా నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే అభిమానులు పాల్గొన్నారు.

# బిగ్ టివి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

జహీరాబాద్, జనవరి 11( ప్రజా జ్యోతి న్యూస్)

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మానవసేవయే మాధవసేవగా అదొక్కటే కాకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్నటువంటి మీడియా ఇప్పుడు ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని బిగ్ టీవీ ఆధ్వర్యంలో బాలాజీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలోని నెంబర్ (5) స్కూల్ ఆవరణలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ పట్టణంతో పాటు నలుమూలల గ్రామాల నుండి ఈ ఉచిత క్యాంపుకు ప్రజలు వచ్చి వారి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రోగులకు కావలసిన షుగర్ టెస్ట్, బీపీ, ఈసీజీ, వంటి తదితర రోగాలను పరీక్షించి ఉచిత మందులను అందజేశారు. అనంతరం రోగులు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్యం శిబిరాన్ని నిర్మించిన బిగ్ టీవీ యజ మాన్యానికి అలాగే బాలాజీ ఆస్పత్రి డాక్టర్లకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు బాలాజీ హాస్పిటల్ వైద్య సిబ్బంది ప్రజలు



భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మఠం విశ్వనాథ్, మాజీ కౌన్సిలర్ రాములు నేత, బి ఆర్ ఎస్ పార్టీ జహీరాబాద్ నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి మోహన్, నెంబర్ 5 పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రత్నయ్య, బి ఆర్ ఎస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండి మోహన్, బాలాజీ ఆసుపత్రికి వైద్యులు, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# అందవైఖరిలో అధికారులు.. రెచ్చిపోతున్న అక్రమార్కులు

- ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న మట్టి మాఫియా
- అంద వైఖరి వ్యవహరిస్తున్న అధికారులు
- చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు అధికారుల తీరు
- అక్రమ మట్టి రవాణాలను అరికట్టడంలో పూర్తిగా విఫలం
- ముందస్తు ముడుపులు అందాయని ఆరోపణలు
- విజిలెన్స్ అధికారులు దృష్టిసారించి మట్టి రవాణాను అరికట్టాలి

నర్సాపూర్,హత్నూర(ప్రజాజ్యోతి)

ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ లక్షలాది రూపాయల మట్టిని అక్రమంగా మట్టి మాఫియా తరలిస్తున్న మామూళ్ల మత్తులో అధికారులు చర్యలు తీసు కోకపోవడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిస్తున్నారు. కొందరి ప్రజా ప్రతినిధుల పట్ల సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. హత్నూర మండలం తర్కల ఖానాపూర్, మల్కాపూర్ చెరువులలో నుండి 15 రోజులుగా కొన్ని వందల టన్నులకు పైగా మట్టి తరలించాలని ఆరోపణలు బలంగానే వినవస్తున్నాయి. నర్సాపూర్, సంగారెడ్డి ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న మల్కాపూర్ చెరువులో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా మట్టిని తరలిస్తూ



లక్షల రూపాయలు అర్జిస్తున్నారు.ప్రధాన రహదారి పక్కన జరిగే అక్రమ మట్టి తవ్వకాలు అధికారులకు మాత్రం కానరావడం లేదు.ప్రతిరోజు రాత్రి వేళలో వందల ట్రిప్పులకు పైగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. అధికారులకు అక్రమ పట్టి రవాణాపై ముందస్తు ముడుపులు అందాయని బలమైన ఆరోపణలు వెలివెత్తుతున్నాయి.మట్టి తవ్వకాలు,అక్రమ రవాణాను అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని స్థానికులు పేర్కొన్నారు.రాత్రి వేళలో జరిగే అక్రమ మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాల్సిన మైనింగ్,ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటం ఎంత మేరకు మామూలు ముట్టాయో తెలిపేందుకు నిదర్శనం వారి మౌనం.మట్టి రవాణాపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారించి అక్రమార్కుల ఆగడాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పైతర లో క్రికెట్ పోటీలు యువతకు అండగా యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి





కొల్చారం (ప్రజాజ్యోతి )

పండగ వేల గ్రామంలోని యువకులంతా ఐకమత్యంతో... సోదర భావంతో కలిసిపోయేందుకు ఈ క్రికెట్ పిపిఎల్ పోటీలు దోహద పడతాయని బిఆర్ఎస్ పార్టీ యూత్ ఐకాన్ యాబన్నగారి రవితేజ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతర గ్రామంలో శనివారం పైతర ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలను కొబ్బరికాయ కొట్టి టాస్ వేసి ప్రారంభించారు. ఈ పి పి ఎల్ సీజన్ 2 పోటీలకు గ్రౌండ్ స్పాన్సర్ టిపిసిసి నర్సాపూర్ నియోజకవర్గ డెలిగేట్ సోమన్న గారి రవీందర్ రెడ్డి గ్రౌండ్ స్పాన్సర్ కాగా, నాలుగు జట్లకు లోకల్ బాయ్స్ జట్టుకు ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, గల్లీ క్రికెటర్స్ జట్టుకు సమరసింహారెడ్డి, 11 స్టార్స్ జట్టుకు ఏ ఆదం, సూపర్ స్టార్స్ జట్టుకు వెల్మకన్నె ఎల్లేశం టీ షర్ట్స్ స్పాన్సర్స్ గా, అలాగే బ్యాట్స్ స్పాన్సర్లు కుమ్మరి సత్యం, మహేశ్వర్ రెడ్డి, బాల్స్ పాన్సర్ జంగం రాజు, వాటర్ స్పాన్సర్ కుమ్మరి శివకుమార్ వ్యవహరిస్తుండగా, గెలిచిన జట్లకు విన్నర్ కు 20 వేల రూపాయలు, రన్నర్ కు 10000 రూపాయల నగదు ప్రైజ్ తో పాటు, ట్రోఫీలను బి ఆర్ ఎస్ యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి అందజేయనున్నారు. ఈ సందర్భంగా రవితేజ రెడ్డి మాట్లాడుతూ స్పాన్సర్ల అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు టీంల కెప్టెన్లు బండాల లక్ష్మణ్, రాపోల్ రన్వీర్, కుమ్మరి నరేష్, నాగరాజు గౌడ్లతో పాటు రాజా గౌడ్, యువకులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



జహీరాబాద్, జనవరి 11( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల ఎస్ఐ నరేష్ కుమార్ చేతుల మీదుగా శ్రీ కేతకీ రజక సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ఎండి ముల్తానీ కాంగ్రెస్ నాయకులు అభిలాష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మజర్అహ్మద్, పరమేశ్వర్, బాగప్ప, శివన్న, గోపాల్, అమృతం, రజక సంఘం నాయకులు శ్రీశైలం, కృష్ణ, రాజు, నరేష్, శివకుమార్ ఎల్గొయి రాజు, నాగభూషణం, రవి, యాదగిరి, శ్రీయాంక్ డిజిటల్స్ నర్సింహ మరియు తదితరుల పాల్గొన్నారు.

# ఆటలలో గెలుపోటములు సహజం




జహీరాబాద్, జనవరి 11( ప్రజా జ్యోతి న్యూస్ )

ఆట పోటీలలో గెలుపోటములు సహజమని ఎవరు మనస్పర్థలు లేక శాంతి యత వాతావరణంలో స్నేహ పూర్వకంగా క్రికెట్ మ్యాచ్ ఆడాలని జిబి గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ పాస్టరేట్ కమిటీ సభ్యులు అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గ జహీరాబాద్ పట్టణ కేంద్రంలో మెథడిస్ట్ రూరల్ హై స్కూల్ గ్రౌండ్ నందు నిర్వాహకులు ఇజ్రాయెల్ బాబీ ఆధ్వర్యంలో 5 రోజు లకు గాను డే అండ్ నైట్ కొనసాగే రెవరెండ్ జిబి గార్డెన్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం మధ్యాహ్నం జిబి గార్డెన్ మెమోరియల్ సెంట్రల్ చర్చ్ పాస్టరేట్ కమిటీ సభ్యులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మొదటి రోజు మొదటి మ్యాచ్ హుగ్గెల్లి మరియు దిగ్వాల్ నడుమ కొనసాగగా హుగ్గెల్లి విజయం సాధించింది. 2వ మ్యాచ్ ఇప్పపల్లి మరియు విద్యుత్ శాఖ జహీరాబాద్, 3వ మ్యాచ్ పీబిసి కాలనీ జహీరాబాద్, కానపూర్ కోహిర్ నడుమ హోరా హోరీగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిబి గార్డెన్ మెమోరియల్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చ్ పాస్టరేట్ కమిటీ సభ్యులు సత్యనందం, రాజారావు, దేవదాస్, ప్రదీప్, జోన, నిరంజన్, అశోక్, మరియు అమృత్ అల్లీపూర్, సామెల్, రాజు,ప్రవీణ్, యోహాన్, మోహన్, నాతాన్, జోన నరేష్, ప్రవీణ్,లావన్, వింకుల్, ప్రవీణ్ జోన్స్, నవీన్ చింటూ,బాబీ,స్వరాజ్, కరన్ అల్లీపూర్, కే.నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చకాయ పైన స్వామి వివేకానంద

నారాయణఖేడ్:



భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ మంతా చాటిన స్వామి వివేకా నంద జనవరి 12న జన్మిం చారు. ఈ పర్వదినాన్ని భారతీ యులు ప్రతి సంవత్సరం జాతీ య యువజన దినోత్సవం నేషనల్ యూత్ డే గా జరుపు కుంటారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. ఈ సందర్భంగా వినూత్నంగా స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ నారాయణఖేడ్ పట్టణానికి చెందిన గుండు శివకుమార్ పుచ్చ కాయ పైన మరియు బాదం ఆకుపైన స్వామి వివేకానంద చిత్రాలు వేసి తన అభిమానాన్ని చాటుకున్నాడు.

# రైతులను నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ

- ఆందోల్ మాజి ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్
- అంబేద్కర్ ఇచ్చిన హక్కులను కాలరాస్తుంది కాంగ్రెస్ పార్టీ
- ఆశ పడితే గోస పడతాం అన్న కేసీఆర్ మాట నిజమైంది.
- స్థానిక ఎన్నిల లబ్ధి కోసమే రైతు భరోస ప్రకటన.



టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):

ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను వంచించిందని, స్వయంగా ఆరు గ్యారంటీలను ప్రకటించిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల మాటలు నీటి మూటల వలె తేలిపోయాయని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రైతులకు ఎకరానికి రూ.10 వేల రైతు బంధు ఇవ్వగా, తాము ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని మాయ మాటలతో రైతులను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రూ.15 వేలకు బదులుగా రూ 12 వేలు ఇస్తామని రైతన్నకు వెన్నుపోటు పొడిచిన వైఖరిని నిరసిస్తూ టేక్మాల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రైతులు పెద్ద ఎత్తున టేక్మాల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని ఇచ్చి తమ నిరసనను తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని బాండ్ పేపర్పై రాసి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ విఫలమైందన్నారు మాయ మాటలు చెప్పిన వారు ఇప్పుడు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. రూ. 2లక్షల రుణమాఫీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ చెప్తున్నప్పటికిని ఇప్పటికి చాలా గ్రామాల్లో రుణమాఫీ కాలేనివారు చాలా మంది ఉన్నారని, అందులో అనవసరంగా కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోస పోయామని కాంగ్రెస్ కార్యకర్తలే బాధపడుతున్నారని తెలిపారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బందు , కేసీఆర్ కిట్టు, కల్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వడం లేదన్నారు. ఈ వర్షకాలం వరి ధాన్యం కొనుగోలులో సగానికిపైగా దాన్యం దళారుల పాలైందన్నారు. కేసీఆర్ హయాంలో 24గంటలు వ్యవసాయానికి కరెంటు ఇస్తే ఇప్పుడు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని దుస్థితి నెలకొందన్నారు. కేసీఆర్ చెప్పినట్లు ఆశ పడితే గోస పడతాం అనే విషయం నిజమైందన్నారు. ఇప్పుడు ఇస్తామంటున్న రైతు భరోసా కూడా కేవలం స్థానికల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని చేసిన ప్రకటన తప్ప రైతుల శ్రేయస్సు కోసం చేసింది కాదన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ప్రజలకు ఇచ్చిన హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇప్పుడు కూడా మోసపోతే మరో నాలుగేళ్లపాటు ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప, మాజీ ఎంపీపీ చింత స్వప్న రవి, బి నాయకులు నాయికోటి భాస్కర్ ,సలీం ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరలకు ప్రభుత్వం అండగా ఉంటుంది



- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి, జనవరి 11 (ప్రజా జ్యోతి):

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వడ్డె ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నా రెడ్డి వేరు వేరుగా పాల్గొన్నారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వడ్డెర లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని, ఓబన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం: రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మహనీయులు వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్ర ప్రాధాన్యతను తెలియజేశారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్ధంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కోవాలని తెలిపారు. వడ్డెరల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్మన్ పుట్టపాకుల మహేష్, వడ్డెరల సంఘం జిల్లా నాయకులు దాసర్ల భూమయ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, తిరుపతయ్య, వడ్డెర సంఘం నాయకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జనవరి 13వ తేదీ నుండి లోకకళ్యాణ అర్థం భవానిమాత మహా యజ్ఞం ప్రారంభం

జహీరాబాద్ జనవరి 11( ప్రజా జ్యోతి న్యూస్)



నియోజకవర్గం పట్టణ కేంద్రంలో పురపాలక సంఘ పరిధిలో గల శనివారం నాడు పత్రిక ప్రకటనలో శ్రీ క్రోధి నామ సంవత్సర పుష్య మాసము శుద్ధ పౌర్ణమి తేదీ 13 /1/ 2025 ఉదయం 11: 45 నిమిషములకు మధ్యాహ్నం 2:30 గంటలకు లోక కళ్యాణార్థమై రోజు ప్రజల యొక్క బాధ నివారణార్థం కుటుంబల్ అయి సంకల్పించిన ప్రతి సంవత్సరాను సారము లోకకళ్యాణార్ధము శ్రీ వేణు భట్ మహారాజు ఆధ్వర్యంలో శ్రీ భవాని మాతయజ్ఞము చేయబడును మరియు శ్రీ క్రోధి నామ సంవత్సరం బహుళవిదియ శుక్రవారం తేదీ 31 /1/25 రోజున మధ్యాహ్నం ఒంటి గంట అయిదు నిమిషములకు వృషభ లగ్నం నందు యంత్రా మరియు ధ్వజస్తం ప్రతిష్టాపన కార్యక్రమము జరుగును కావున భక్తు లెల్లరు సకాలములో అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమంలో తను, మన ,ధనములతో సేవ చేసి తీర్థప్రసాదాలను స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం. కార్యస్థలము సత్వార్ గుండేరావు జామ తోట గ్రామము : హోతి (కే) భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ వారు తెలిపారు.

## రేణుకా మాత ఆలయంలో చోరీ





కొల్చారం ప్రజాజ్యోతి:

మండల కేంద్రం కొల్చారం లోని శ్రీ రేణుకా మాత ఆలయంలో దొంగలు పడి బంగారు నగలు, నగదు ను దోచుకెళ్లిన ఘటన శు క్రవారం రాత్రి చోటుచేసుకుంది.ఆలయ మండపంలోకి ప్రవేశించి దొంగ ఎస్ఎస్ డోర్ ను పగలకొట్టి గుడి ప్రధాన ద్వారం ను ధ్వంసం చేసి హుండీలోని నగదును అమ్మవారి రెండు ముక్కుపుడకలను దోచుకెళ్లారు. ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఎస్ డోర్, తలుపు ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి లోనికి వెళ్లిన దొంగలు మండపంలోని హుండీని ఆలయానికి కొద్ది దూరం వరకు తీసుకెళ్లారు. తాళం పగులగొట్టి అందులోని నగదు దోచుకెళ్లారు. కొల్చారం గౌడ సంఘం సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మమ్మద్ గౌస్ తెలిపారు. క్లూస్ టీం సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. ఆలయంలోని అన్ని సీసీ కెమెరాల లైవ్ ఫుటేజీని పరిశీలించగా ఆలయ మండపంలోని సీసీ కెమెరాల్లో దొంగతనం జరిగిన తీరు రికార్డు అయింది. ఒక వ్యక్తి తలుపు పగలగొట్టి హుండీ తీసుకెళ్తున్న దృశ్యం సీసీ కెమెరాలో స్పష్టంగా నమోదయింది.త్వరలో నే దొంగలను పట్టుకుంటామని ఎస్సై పేర్కొన్నారు.

# శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి దేశం కోసం చూపించిన త్యాగం, కృషి నిరుపమానం

**– కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్**



**వనపర్తి, జనవరి 11 (ప్రజా జ్యోతి):**

"జై జవాన్, జై కిసాన్" అనే నినాదంతో దేశాన్ని ముందుకు నడిపించిన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి దేశం కోసం చూపించిన త్యాగం, కృషి నిరుపమానమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి, వడ్డే ఓబన్న 209వ జయంతిలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ.. దేశ సేవకుడు, సరళతకు ప్రతీక, భారతదేశ రెండవ ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి సందర్భంగా ఆయనకు మనమంతా గౌరవ నివాళులు అర్పిద్దామన్నారు. "జై జవాన్, జై కిసాన్" అనే నినాదంతో దేశాన్ని ముందుకు నడిపించిన శాస్త్రి దేశం కోసం చూపించిన త్యాగం, కృషి నిరుపమానమని అన్నారు. ఆయన ఆశయాలు, విలువలు మనందరికీ స్ఫూర్తిగా నిలవాలనీ కోరారు. ఆయన సేవలను గుర్తుచేసుకొని, దేశ సర్వోన్నత లక్ష్యాల సాధన కోసం మనమందరం అంకితమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ నక్క రాములు చంద్రకళ ఎల్ఐసి కృష్ణ లక్ష్మీ రవి యాదవ్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అంబటి రమేష్ తిరుపతయ్య నరేష్ మాజీ కౌన్సిలర్ చుక్క రాజు ఆర్ బి రవి సాగర్ సంగాకర ఖాజా బాబా ఇర్ఫాన్ అస్లాం సమీర్ జాంగిర్ వసీం ఈశ్వర్ సురేష్ కిరణ్ నందిమల్ల కిషోర్ కిరణ్ మోహన్ రాజ్ ప్రమోద్ శివ రియాజ్ జునేత్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో పత్రిక రంగానికి ప్రత్యేక గుర్తింపు





**– నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి**

**–ఘనంగా ప్రజా జ్యోతి దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ**

**నాగర్ కర్నూల్ జనవరి 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

సమాజంలో పత్రికా రంగానికి ప్రత్యేక గుర్తింపు స్థానం ఉంటుందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నాగర్ కర్నూల్ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజా జ్యోతి దినపత్రిక నూతన క్యాలెండర్ను ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుల్లా రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఇటు అధికారులకు అటు రాజకీయ నాయకులకు మధ్య వారదులుగా ఉంటూ సమస్యలు పరిష్కరించడంలో జర్నలిస్టులు, పత్రికల పాత్ర కీలకమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజా జ్యోతి దినపత్రిక ఎప్పటికప్పుడు సమస్యలపై ప్రచారాలు చేస్తూ, పత్రికా రంగంలో ప్రజా జ్యోతి దినపత్రిక ప్రత్యేక గుర్తింపు పొందిందని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కొనియాడారు. దినపత్రికల్లో వార్తలు రాసేటప్పుడు నిర్భయంగా స్వేచ్ఛ యుత వాతావరణంలో వార్తలు ప్రజల పక్షాన రాయాలని ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి సూచించారు. ప్రజా జ్యోతి దినపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు ప్రజాజ్యోతి దినపత్రిక ప్రతినిధులు జిల్లా స్టాపర్ సయ్యద్ షఫీ, ఆర్సి ఇంచార్జ్ హమీద్ ఖాన్, ప్రజా జ్యోతి టౌన్ రిపోర్టర్ నేహాల్ అహ్మద్, రిపోర్టర్ ఆరిఫ్ అహ్మద్, రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు

# వడ్డే ఓబన్న ధైర్యం,త్యాగం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం: జిల్లా అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ



**గద్వాల జనవరి 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

వడ్డే ఓబన్న జీవితం,స్వాతంత్ర్య పోరాటంలో చేసిన త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని,ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు,సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు.వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని,ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు.వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటీష్ పాలకుల వ్యతిరేకంగా చేసిన పోరాటం చాలా ప్రాముఖ్యమైనదని,ఆయన యొక్క ధైర్యం,నిస్వార్థత, దేశభక్తి నేటి తరాలకు ఒక మార్గదర్శకంగా ఉందని ఆయన పేర్కొన్నారు.వడ్డే ఓబన్న వంటి మహానుభావుల త్యాగాలను గుర్తించి,మనం కూడా తమ మార్గంలో నడిచి,సమాజానికి,దేశానికి సేవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,ఏవో వీరభద్రప్ప,బి.సి సంక్షేమ అధికారి రమేష్ బాబు,ఎస్సీ సంక్షేమ అధికారి సరోజ,జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమితులైన సి.అంజిరెడ్డి

**– శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు**



**జహీరాబాద్, జనవరి 11( ప్రజా జ్యోతి న్యూస్ )**

శనివారం మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ బిజెపి పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమితు లైన సి.అంజిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా అంజిరెడ్డి ఎన్నికలలో విజయం సాదించాలని ఆకాక్షిస్తు ఎన్నికల్లో గెలుపు కై వ్యూహ రచన పై చర్చించడం జరిగింది. అంజి రెడ్డి ని అభినందించిన వారిలో బీజేపీ రాష్ట్ర నాయకుడు డా. పైడి ఎల్లారెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ టి.కృష్ణారెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచారసహ కార్యదర్శి సుధీర్ బండారి, బీజేపీ సీనియర్ నాయకులు పి.విజేందర్ రెడ్డి, బీజేపీ జిల్లా సహ కోశాధికారి శ్రీనివాస్ గుప్త, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ పూరి, రంగారెడ్డి, గోపాల్ రెడ్డి వున్నారు.

# అతివేగంతో వాహనాలు నడపరాదు

**– నాగలిగిద్ద ఎస్సై పి సాయిలు**




**నారాయణఖేడ్:**

మద్యంసేవించి, అతివేగంతో వాహనాలు నడిపి ప్రాణాలు తీసుకోరాదని నాగలిగిద్ద ఎస్సై పి సాయిలు కోరారు. శనివారం ఖరస్గుత్తి గ్రామంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రజలను అవగాహన కార్యక్రమం కల్పించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు సీటు బెల్టు, మరియు హెల్మెట్ తప్పకుండా వాడాలని సూచించారు. సీట్ బెల్టు, హెల్మెట్ వంటి నిబంధనలతో పాటు మద్యం సేవించి వాహనాలను నడప రాదు అని కోరారు. వాహనాలను రోడ్డుపైన శ్రద్ధతో నడపాలని, అశ్రద్ధ వహించరాదని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన ధ్రువీకరణ పత్రాలు తప్పకుండా ఉంచుకోవాలని అని అన్నారు. ఎవరైనా నియమాలను అతిక్రమిస్తే వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరస్ గుత్తి గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్లకు ఆత్మీయ వీడ్కోలు



**కల్హేర్ జనవరి 11(ప్రజాజ్యోతి):**
సంగారెడ్డి జిల్లా కల్హేర్ పోలీస్ స్టేషన్ నుండి ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, సంజీవులు హైదరాబాద్ కు బదిలీ పై వెళ్తున్నారని స్థానిక ఎస్సై వెంకటేశం తెలిపారు. బదిలీ పై వెళ్తున్న ఇద్దరు హెడ్ కానిస్టేబుల్లకు కల్హేర్ పోలీస్ సిబ్బంది శనివారం ఘనంగా శాలువా కప్పి పూలమాలతో ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశం, ట్రేనింగ్ ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్యక్షునిగా ఓమర్ ఖాన్



**మెదక్ (ప్రజాజ్యోతి )**
జిల్లా కేంద్రం మెదక్ పట్టణంలోని ఆజంపుర లో గల మైనారిటీ ఫంక్షన్ హాల్ లో శనివారం మిల్లి కౌన్సిల్ మెదక్ నూతన కమిటీనిని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.అధ్యక్షుని గా మహ్మద్ ఒమర్ ఖాన్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సూఫీ, సంయుక్త కార్యదర్శిగా ( జర్నలిస్ట్) మహ్మద్ రియాజుద్దీన్, ఉపాధ్యక్షునిగా ముజీబ్, కోశాధికారిగా మౌలానా అబేద్ అలి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి, జనవరి 11 (ప్రజా జ్యోతి):**
కీర్తిశేషులు గోనూరు యాదగిరి స్మారకార్థం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన వనపర్తి క్రికెట్ లీగ్ సీజన్ 3ని శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొదటగా గోనూరు యాదగిరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని స్నేహభావంతో క్రీడలను ఆస్వాదించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక కౌన్సిలర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే కొందరి బెదిరింపు లేఖలు

**- మావోయిస్టు లేక ముమ్మాటికి ఆవాస్తవం**
**- మిడ్జిల్ మండల కాంగ్రెస్ నాయకులు.**

**జడ్చర్ల జనవరి 11 (ప్రజా జ్యోతి)**
జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి చేస్తూ జడ్చర్లను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొందరు మావోయిస్టుల పేరిట లేఖలు విడుదల చేస్తూ అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు పై భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు ) పేరిట శుక్రవారం లేక విడుదల చేసిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా శనివారం నియోజకవర్గంలోని మిడ్జిల్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. ప్రజల మనిషిగా ఉంటూ, పేదల కష్టసుఖాలు తెలిసిన మా నాయకుడు అనిరుధ్ రెడ్డి పై ఈ విధంగా కుట్రపూరితమైన కార్యక్రమాలు చేయడం సమంజసం కాదని అన్నారు. ఈ మావోయిస్టు లేక ముమ్మాటికి అవాస్తవం. దీనికి అభివృద్ధి నిరోధకులే ముఖ్య కారణం అని ఆరోపించారు. జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక ఇలాంటి దురాలోచనలు చేసి ఎమ్మెల్యే పై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం నాయకుడు. ఎమ్మెల్యేగా ఎన్నికైన మొదటి సంవత్సరంలోని



జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. ఎమ్మెల్యే ఎదుర్కొనే శక్తి లేక ఇలాంటి దురాలోచనలు చేస్తూ బెదిరించాలని చూస్తున్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడే నైజం కాదు అని అన్నారు. ఇలాంటి దుస్సాహసానికి ఒడగట్టిన నాయకుల్లారా ఖబర్దార్.ఈ తప్పుడు లేక విడుదల చేసిన వారి గురించి పోలీస్ అధికారులు విచారిస్తున్నారని ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్య లు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, సాయిలు ఎండి గౌస్ సంపత్ కుమార్ రాజారెడ్డి ఉస్మాన్ మల్లికార్జున్రెడ్డి పర్వతాలు నరేందర్ రెడ్డి శివ గౌడ్ రమేష్ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## మూసాపేటలో మట్టి మాఫియా బ్రిడ్జి పనుల కోసం మట్టి దోపిడీ

**- 70 నుంచి 80 ట్రిప్పర్లలతో దర్జాగా మట్టి అక్రమ రవాణా**
**- పట్టించుకోని రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు**
**- అనుమతులు ఇవ్వలేదు: తహసిల్దార్ రాజు, మైనింగ్ ఏడి సంజయ్**
**- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్**



**అడ్డాకుల, జనవరి 11 ( ప్రజాజ్యోతి)**
మూసాపేట మండలంలోని సంకలమద్ది గ్రామ పరిధిలో గల పందిగుట్ట నుంచి శనివారం ఇటాచీలతో మట్టిని తవ్వి అక్రమ రవాణా చేస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని సామాజిక కార్యకర్త , నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. శనివారం సాయంత్రం " ప్రజా జ్యోతి " తో ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా వేముల స్టేజి వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ వంతెన కోసం సదరు కాంట్రాక్టర్ రెవిన్యూ, మైనింగ్, ఇతర శాఖల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మట్టిని అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిపారు. శనివారం సెలవు దినం కావడంతో అధికారుల అటువైపు చూడరన్న ధీమాతో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా సంకలమద్ది పందిగుట్ట నుంచి భారత్ బెంజ్ లు, ట్రిప్పర్లతో గుట్టలోని మట్టిని దర్జాగా అక్రమ రవాణా చేశారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 70 నుంచి 80 భారత్ బెంజ్, టిప్పర్లతో ఈ అక్రమ మట్టి రవాణాలను సదరు కాంట్రాక్టర్ చేసినట్లు ఆయన ఆరోపించారు. శనివారం బ్రిడ్జి పనుల కోసం ఈ అక్రమ మట్టి రవాణాను కొనసాగిస్తుండగా కొందరు నేనుసైతం స్వచ్ఛంద సంస్థ దృష్టికి తీసుకువచ్చారని, దీంతో వెంటనే స్పందించిన సామాజిక కార్యకర్త , నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఈ మొత్తం వ్యవహారంపై ఆరా తీశారు. ఈ విషయమై మూసాపేట తహసిల్దార్ రాజు, మైనింగ్ ఏడి సంజయ్ కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా అక్రమ మట్టి రవాణా చేసిన బిడ్జి కాంట్రాక్టర్ పై కేసులు నమోదు చేసి, వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయా వాహనాలను జప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ మట్టి రవాణా చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, లేదంటే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో పాటు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్,జనవరి 11 ప్రజా జ్యోతి**



ప్రభుత్వ పథకాల అమలును వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బదావు సంతోష్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ధనవు కలెక్టర్ దేవసహాయంతో కలిసి అధికారులతో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ చర్చించిన ఇందిరమ్మ ఇండ్ల అమలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలు అమలు విధివిధానాలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే జిల్లాలో పూర్తి చేయడం జరిగిందని అర్హత గల నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం పకడ్బందీగా మనం చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు.రైతుల సంక్షేమం నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సమీక్షించి లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలని అర్హులైన నిరుపేదలకు ఇండ్లు కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని,గ్రామసభలు నిర్వహించి తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఖరారుచేయాలన్నారు. ప్రతి మండలాన్ని రెండు విభాగాలుగా విభజించి ప్రతిభ విభాగానికి డిప్యూటీ తాసిల్దార్ బాధ్యత వహించేలా నియమించాలని,డిప్యూటీ తాసిల్దార్ తో పాటు సీనియర్ అసిస్టెంట్ లేదా జూనియర్ అసిస్టెంట్ ఒక కంప్యూటర్ ఆపరేటర్ను కూడా ఉంచుకుని డేటాను సక్రమంగా సమీక్షించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాలయాపన వద్దు వర్గీకరణ ముద్దు

**– ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్**

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చలో హైదరాబాద్ మాదిగల మహాగర్జన సభను విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ అన్నారు. ప్రెస్ క్లబ్ లో శనివారం మాదిగల మహా గర్జన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేయకుండా ఉద్యోగం నియామకాలు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 12 లక్షల రూపాయల అభయ హస్తం పథకం అమలు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరున ఇస్తున్న ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకే అంటే ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని డప్పు చెప్పు వృత్తిదారులకు 4000 రూపాయలు పెన్షన్ ప్రకటించాలి. అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలన్నారు. మాదిగ చర్మకారుల లీడ్ క్యాప్ భూములను పరిరక్షించి నిధులు మంజూరు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సిద్దిని రాజ మల్లయ్య మాదిగ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొంబాయి వెంకన్న మాదిగ, జిల్లా అధ్యక్షులు లింగాల కృష్ణ మాదిగ జిల్లా ఉపాధ్యక్షుడు జంగాపల్లి సాయిలు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ ప్రశాంత్ మాదిగ జిల్లా కమిటీ సభ్యులు దండు రాజు ముత్యాల దానియేలు, గజపాక ఎల్లన్న, రమేష్ , అశోక్ మాదిగ సుక్క మనోహర్ పాల్గొన్నారు.

# కాకతీయలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**సిద్దిపేట ప్రజాజ్యోతి:**
పట్టణం లోని కాకతీయ టెక్నో హైస్కూల్ ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు విద్యార్థులు ఉపాధ్యాయులు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో భోగి మంటలు, పాలు పొంగించడం, 20 రకాల పిండి వంటలతో ఎగ్జిబిషన్ నిర్వహించడం, కైట్ ఫెస్టివల్,గంగిరెద్దులవిన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, హౌరా!అనిపించి అబ్బురపరిచారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి జగ్గు మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ..కాకతీయ టెక్నో హైస్కూల్ సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయని, ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేసి, వారి నైపుణ్యాన్ని వెలికి తీసుకోవడం, మన సంస్కృతి సంప్రదాయాన్ని తెలపడం అభినందనీ యమన్నారు. అలాగే భోగి మంటలు, కైట్




ఫెస్టివల్, ముగ్గుల పోటీలను తిలకించి, ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొని నగదు బహుమతులు గెలుచుకున్న మహిళలకు బహుమతులను అందించారు.

## ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలి



**– రాష్ట్ర హైకోర్టు జడ్జి బి.విజయసేన్ రెడ్డి**

**చేర్యాల ప్రజాజ్యోతి :**
ప్రజలకు సత్వర న్యాయం అందాలంటే న్యాయవాదులు ఉత్సాహంగా పనిచేయాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి మరియు జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి బి.విజయసేన్ రెడ్డి అన్నారు. శనివారం చేర్యాల పట్టణంలో ఫస్ట్ క్లాస్ సివిల్ జూనియర్ కోర్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేర్యాల, కొమరవెల్లి, ధూల్ మిట్ట మద్దూర్ ప్రాంత ప్రజలకు న్యాయ సేవలను అందించేందుకు బాధ్యతగా చేర్యాల పట్టణంలో జూనియర్ సివిల్ కోర్టును ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. లాయర్ ఉద్యోగం చాలా స్వేచ్ఛతో కూడుకున్నదని ప్రజలకు మంచి జరగాలంటే మీరు ఉత్సాహంతో పనిచేసి ఈ కోర్టు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు కాలయాపన చేయకుండా న్యాయ సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కోర్టు కేసుల పరిష్కారంలో నూతన టెక్నాలజీ చాలా ఉపయోగకంగా ఉంటుందని భవిష్యత్తులో ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ కూడా న్యాయ వ్యవస్థలో కీలకపాత్ర పోషించనున్నదని అన్నారు. కుటుంబ తగాదాల కేసులను సామాజిక స్పృహతో పరిష్కరించాలని అన్నారు. ప్రస్తుతం ప్రజల ఆర్థిక స్థితి గతంతో పోలిస్తే పెరిగిందని, 20, 30 సంవత్సరాలుగా ఎంతో కష్టపడితే అది సాధ్యమైందని. ఇప్పుడు పెరిగిన ఆర్థిక స్థితిని చూసి ఈ జనరేషన్ కు కష్టం విలువ తెలియకుండా పెంచరాదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ఇవ్వవలసింది ఆస్తులు, అంతస్తులు కాదని మంచి విద్యా




క్రమశిక్షణ అందించాలని అన్నారు. సీనియర్ లాయర్లు జూనియర్ లాయర్లకు అవకాశాలు కల్పించి వారు వృత్తిపరంగా ఎదిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కోర్టు ఓపెనింగ్ కార్యక్రమానికి ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన మిమ్మల్ని చూస్తేనే ఈ ప్రాంతాల కోర్టు ఏర్పాటు ఎంత అవసరమో తెలుస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు ప్రముఖ స్థానం ఉంది జిల్లా ప్రిన్సిపాల్ సెషన్స్ జడ్జి సాయి రమాదేవి జిల్లా ప్రిన్సిపాల్ సెషన్స్ జడ్జి సాయి రమాదేవి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థకు ప్రముఖ స్థానం ఉందని చేర్యాలలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు అన్నారు. ఈ ప్రాంత పౌరులకు సత్వర న్యాయ సేవలు అందించేందుకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు.ఇన్చార్జి జిల్లా కలెక్టర్ అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఈ ప్రాంత దీర్ఘకాలిక అభివృద్ధికి ఈ కోర్టు ఏర్పాటు చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.సిద్దిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ 20 సంవత్సరాల కల చేర్యాలలో కోర్టు ఏర్పాటు అన్నారు ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాల్ లక్ష్మి హైకోర్టు జడ్జిని జిల్లా జడ్జిని పూల బోకే శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాసాధికారి సంస్థ ద్వారా దివ్యాంగులకు ఉపకరణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిస్టిక్ జడ్జ్, సిద్దిపేట, జనగామ, గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులు, న్యాయవాదులు, న్యాయశాఖ ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు:ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట జిల్లా ప్రజాజ్యోతి జనవరి11:**
నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏక్లాస్పూర్ గ్రామ శివారులో కొంతమంది డబ్బులు పందెం పెట్టుకుని పేకాట ఆడుతుండగా టాస్కోర్స్, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి ఐదు మందిని 1. యాబన్న,2. వెంకటయ్య,3. మిగులాన, 4.మహేష్, 5.కృష్ణయ్య, ఐదుగురు వ్యక్తుల వద్ద నుండి రూ. 6,700/-రూపాయలు, 05 ద్విచక్ర వాహనాలు మరియు 01 బజాజ్ ఆటో, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా పేకాట ఆడిన, కోడిపందాలు ఆడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**– ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 11:**
శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన టి.అంజమ్మ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 51,000/బి యాభై ఒక్క వేల రూపాయల చెక్కును శనివారం నర్సాపూర్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు,ఈ కార్యక్రమంలో పట్టణ బల్దియా ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, సత్యంగౌడ్, షేక్ హుస్సేన్, తొంట వినయ్, సద్దాం, తాజా మాజీ సర్పంచ్ గైనిబైటి శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఎంపిటిసి ఆకుల ఇందిరా శ్రీనివాస్, ఎల్లమయ్య చింత స్వామి, ఉమ్లా నాయక్,తదితరులు ఉన్నారు,

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

**– తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 11:**
శివ్వంపేట మండలం లింగోజిగూడ పంచాయతీ కి చెందిన తాండ లో మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మాలోత్ చందర్ నాయక్,అలాగే అదే తండాలో పది రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందిన మాలోత్ అమ్రా నాయక్,ల కుటుంబాలను పరామర్శించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,వారి సొంత నిధుల నుండి ఒక్కొక్కరికి 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో శివ్వంపేట మండల నాయకులు చింత స్వామి,లింగోజిగూడ మాజీ సర్పంచ్ రవి,మాలోత్ గోపాల్,మాలోత్ శంకర్,పిల్లుట్ల గ్రామ కమిటీ తెరాస వైస్ ప్రెసిడెంట్ పిల్లి శివకుమార్,సంద్ర సుదర్శన్,పిల్లుట్ల గ్రామ ప్రెసిడెంట్ తెరాస బుర్ర ఆంజనేయులు గౌడ్,తాండ వాసులు పాల్గొనడం జరిగింది,

## కాల్వల పేర్లతో రైతులను మోసం చేస్తూన్న బిఆర్ఎస్ నాయకులు

– పాలాభిషేకాల పేరుతో హరీష్ రావ్ అనుచరుల డ్రామాలు
– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



చిన్నకోడూర్ ,జనవరి 11 (ప్రజా జ్యోతి):

అధికారం లో వున్నప్పుడు సోయి లేకుండా ఇప్పుడు అధికారం కోల్పోయాక కాలువల పేరు తో బిఆర్ఎస్ నాయకులు పాల అభిషేకల పేరు తో డ్రామాలడుతూ రైతులపై ముసలి కన్నీరు కారుస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మండిపడ్డరు. శనివారం రోజు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు 10 ఇండ్లు అధికారం లో ఉండి నియోజకవర్గం లో మండల పరిధిలోని కొచ్చాగుట్ట పల్లి, ఎల్లయ్యపల్లి, కొత్తపల్లి, కాసారంపల్లి, అల్లీపూర్, చెలకలపల్లి గ్రామ ల రైతు ల భూములు పరిహారం ఇవ్వకముందే దౌర్జన్యంగా గుంజుకొని అన్నపూర్ణ రిజర్వాయర్ నిర్మించి కాలువలు తవ్వకుండ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అనుచరులు అడ్డుకుంటూ ఉంటే అప్పుడు అధికారం లో వున్నా మాతి మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తమ అనుచరులు భూములు కోల్పోవద్దని డ్రామాలడుతూ కాలువలు తవ్వడం మరిచి ఇప్పుడు అధికారం పోగానే తమ అనుచరుల తో పాలాభిషేకలు చేపించుకోవటం సిగ్గుచేటన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ పక్షాన కాలువలు తవ్వి మండలం లోని అన్ని చెరువులకు నీరు ఇచ్చేవిధంగా ఉమ్మడి జిల్లా పెద్దలు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సిహా, ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి .దృష్టికి తీసుకువెలుతామన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపఅధ్యక్షులు సందబోయిన పరశురాం , సెక్రటరీ కోరిమి రాజు,యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సింగరాళ్ళ మల్లన్న జాతరకు ఏర్పాట్లు పూర్తి.

–కోరిన భక్తుల కోర్కెలు తీర్చే మహిమ గల్ల దేవుడు
–గ్రామస్థులు ఎక్కడ ఉన్న జాతర సమయంలో గ్రామానికి చేరుకుంటారు



తొగుట జనవరి11 (ప్రజా జ్యోతి):

కోరుకున్న భక్తులకు కోరికలు తీరుస్తూ కొంగు బంగారమైన సింగరాల మల్లన్న ఆలయం రోజు రోజుకి అభివృద్ధి కొనసాగుతుంది. సిద్దిపేట జిల్లా తొగుట మండలంలోని జప్తి లింగారెడ్డిపల్లి గ్రామం లో 12 తేదీ ఆదివారం రోజున శ్రీ సింగరాల మల్ల న్న జాతర బండ్లు ఊరేగింపు బోనాలతో గ్రామస్థు లు ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ జాతర రోజున దేశంలో, ఇతర దేశాలకు, ఎక్కడికి వెళ్లినా ఈ ఉత్సవాల సమ యంలో గ్రామానికి చేరుకుంటారు. ముఖ్యంగా ఈ ఆలయం చరిత్ర గురించి గ్రామస్థులు చెప్పిన విధా నం తాత ముత్తాతల నుండి ఈ ఆలయానికి ఒక ప్రతిష్ట ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో శతాబ్దాల క్రితమే చిన్న పాటి ఆలయం ఏర్పడి ఉందని పూర్వీకులు తెలిపినట్లు ఇప్పటికీ అంటుంటారు. ప్రస్తుతం ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు దాతల ద్వారా ఆర్థిక సహాయాన్ని వెచ్చించి గుడి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఆయ ప్రభు త్వాల, స్థానిక నాయకుల సహకారంతో సీసీ రోడ్లు, విద్యుత్ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. శతా బ్దాల క్రితమే చరిత్ర కలిగిన మల్లన్న ఆలయం మహిమ గల్ల దేవుడని రోజు రోజుకు భక్తులు కోర్కెలు తీరు స్తూ కొంగుబంగారమై అందరి ఇల వేల్పుగా నిలుస్తు న్నారని వారు తెలిపారు. సంక్రాంతి ముందు ఆది వారం రోజుల గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఇండ్ల ను శుభ్రం చేసుకొని ప్రత్యేక శ్రద్ధతో జాతర ఉత్సవాలు నిర్వహించుకుం టామని అన్నారు. జాతరకు వారం రోజుల ముందు జిట్టి కుంభాలు పోసి జాతర ఉత్సవాలు ప్రారంభిస్తాం. జాతర రోజున బండ్లు, బోనాలు, పోతరాజుల నృత్యాలతో జాతర ఉత్స వాన్ని అంగరంగ వైభవంగా నిర్వహి స్తాం. ఆలయా నికి రాతి గడప ఉండడంతో ఈ గ్రామం పరిసరా లలో ఇప్పటివరకు వడగళ్ల వాన కురిసిన సందర్భా లు లేవని పూర్వీకులు, ప్రస్తుత చెప్పుకుంటారు. మండల పరిధిలోని వివిధ గ్రామా ల నుండి జిల్లా లోని, ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రా ల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మల్లన్నకు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయానికి ఉన్న ప్రతిష్ట చాలా గొప్పదని మొక్కిన వారికి వరాలిస్తు న్న మల్లన్న దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుం టారు. ఆల యానికి ఈశాన్య దిశలో గుండం ఉందని అందులో ఏ సమయంలోనైనా నీరు ఉంటుంది. ఎంత ఎండా కాలమైనా ఎప్పటికీ నీళ్లు ఉంటాయని చెప్తున్నారు. అందులో నీళ్లు ఉండడానికి ఆలయం కింది భాగం లో నుండి రెండు దారల నీరు గుండం లోకి వస్తుం దని, ఇది గమనించిన గ్రామస్తులు రెండు పైపులు ఏర్పాటు చేసి నీటి దారులను అందులోపడేలాగా చేశామని చెప్పారు. ఈ బావిలో నీరు తాగడం వల్ల వ్యాధుల నుండి విముక్తి కలుగుతుందని అన్నారు. ఆలయా నికి మహర్దశ సంత రించు కుందని ప్రతి సంవత్స రం కొంత కొంత అభి వృద్ధి పనులు కొన సాగుతున్నాయి.ఈ సంవత్సరం చివరి దశకు చేరు కున్నాయని, వచ్చే సంవత్సరం మరింత అభివృద్ధి చేసి ఆలయాన్ని అందంగా తీర్చిదిద్దుతామని గ్రామ పెద్దలు తెలిపారు.

## చందాపూర్ గ్రామంలో అగ్ని ప్రమాదం

తొగుట జనవరి11 (ప్రజా జ్యోతి):



ఇంట్లోని దేవుడికి దీపాంతాలను ముట్టిస్తుండగా ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగిన సంఘటన మండలం పరిధిలోని చందాపూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, బాధితుల ప్రకారం..గ్రామానికి చెందిన నూనెర మహేష్ శనివారం ఉదయం ఇంట్లో దేవునికి దీపం పెడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఇళ్లు అంటుకుంది. గ్రామంలోని ప్రజలు ఎంత చల్లార్చిన చల్లారకపోవడంతో గజ్వేల్ నుండి హుటా హుటిన ఫైర్ సిబ్బంది ఫైర్ ఇంజన్ తో మంటలు ఆర్పడం జరిగింది. ఈ ప్రమాదంలో నిత్య అవసర వస్తువులతో సహా పూర్తిగా బట్టలు ఇంట్లో ఉండే సామాను పూర్తిగా కాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యపు డబ్బాలో 8 తులాల బంగారం మరియు 25 తులాల వెండి గొలుసులు. 3 లక్షల 80 వేల రూపాయలు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. గజ్వేల్ నుండి ఫైర్ ఇంజన్ రావడంతో పూర్తిగా మంటలో ఆర్పి వేయడం జరిగింది. ఫైర్ ఇంజన్ ఏఎల్ఎఫ్ శ్రీనివాసులు. ఫైర్ మాన్ శివకుమార్. హెూంగార్డు స్వామి. ఫైర్ ఇంజన్ డ్రైవర్ సతీష్. వచ్చి పూర్తిగా మంటలను ఆర్పి వేయడం జరిగిందని తెలిపారు. పండుగ సందర్భంగా అగ్ని ప్రమాదం వారి ఇంటిలో విషాదాన్ని నింపింది.

### బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన

– మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 11

ముఖ్యమంత్రి సహాయనిధి బాధిత కుటుంబాలకు ఆర్థికంగా ఎంతో ఆసరాగా నిలుస్తాయని మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త అన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన గంగాల శైలజకు ప్రభుత్వం నుండి మంజూరు అయిన 48 వేల రూపాయల చెక్కును మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భం గా వారు మాట్లాడు తూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించు కొని ఆర్థికంగా ఇబ్బందులు పడే బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఆర్థికంగా కొంత ఊరటనిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాసంపల్లి పోచ గౌడ్, వంజరి కొండల్,ఒర్రె శ్రీనివాస్,యాదవ్ దొడ్ల అశోక్,దేవేందర్ గౌడ్, కోవూరి వెంకటేష్,త్రినేష్ గౌడ్,ఖదీర్,వజ్ర హరి,తదితరులు ఉన్నారు,

### పండకు ఊరెళ్ళే వారు జాగ్రత్తలు పాటించాలి

–జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్ కర్నూల్ జనవరి 11 ప్రజా జ్యోతి



సంక్రాంతి పండుగకు ఊరెళ్ళే వారు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జిల్లా ప్రజలకు సూచించారు. ఇంటికి తాళం వేసేటప్పుడుడోర్ కర్టన్ అడ్డంగా ఉంచి ఎవరు గమనిం చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఊరికి వెళ్లేటప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం అందించి ఇంటి పక్కన వారికి తెలపాలని సూచించారు.

### చేర్యాల లో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలి

చేర్యాల ప్రజాజ్యోతి :



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యం లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భం గా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు డు ఆముదాల రంజి త్ రెడ్డి మాట్లాడుతూ చేర్యాల మండలంలో పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు చేర్యాల లో దాదాపు 700 నుంచి 900 విద్యార్థులు చేర్యాల పట్టణం లో మండల కేంద్రంలో చదువుతున్నారని పోస్టేట్ రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు అందుబాటులో ఉంటదని దానివల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని వారు అన్నారు తక్షణమే ప్రభుత్వానికి ఒత్తిడి తీసుకురావాలన వారు కోరారు ఈ కార్యక్రమంలో చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ డివిజన్ నాయకులు తాడూరు విక్రమ్ లెనిన్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

జగదేవపూర్: జనవరి 11(ప్రజాజ్యోతి)

గత పక్షం రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేసిన సంఘటన జగదేవపూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఉదయం మహిళలు ఖాళీ బిందెలు తీసుకొచ్చి రోడ్డుకు అడ్డంగా పెట్టి బైఠాయించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ గత పదిహేను రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తాగునీటికి నానా తంటాలు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది తలా కొన్ని డబ్బులు పోగేసుకొని బోరుబావిని తవ్వించుకున్నట్లు పేర్కొన్నారు. పలుసార్లు సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారుల దృష్టి తీసుకపోయినా ఫలితం లేదని ఆరోపించారు. సమస్య పరిష్కరించే వరకు నిరసన కొనసాగిస్తామని హెచ్చరించారు. విషయము తెలుసుకున్న జగదేవపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అలాగే మిషన్ భగీరథ



ఇటిక్యాల గ్రామానికి చేరుకొని నిరసన చేస్తున్న మహిళలకు నచ్చ చెప్పారు. తాగునీటి సమస్య కొంతమేరకు ఉందని వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఏఈ హామితో మహిళలు నిరసనను విరమించుకున్నారు.

# మాదిగ ఉప కూలాల జేఏసి ఎన్నిక

జగదేవపూర్: జనవరి 11 (ప్రజాజ్యోతి)

మాదిగ మాదిగ ఉపకులాల జేఏసీ జగదేపూర్ మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. లక్ష డబ్బులు వెయ్యి గొంతుల సభను విజయవంతం చేయడంలో భాగంగా జగదేవపూర్ మండలంలోని 18 గ్రామాలలో ఉన్న మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వార్డ్ సభ్యులు, ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ సంఘాల నాయకులు పాల్గొని ప్రతి గ్రామం నుండి ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి గొంతులు జాతరను విజయవంతం చేయాలని కమిటీ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో మండల జేఏసీ అధ్యక్షునిగా మాసపాక యాదగిరి, ఉపాధ్యక్షులు పోసానిపల్లి రాజు, కర్రే యాదగిరి ,జంగాని ఐలయ్య, మరాటి కృష్ణమూర్తి, కొలిపాక రాములు, మర్కు కుమార్, మచ్చ గణేష్, కురాడపు బాబు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం వెంకటేశం ,అధికార ప్రతినిధిగా జంగని బాలకృష్ణ ,సహాయ కార్యదర్శులుగా పోసంపల్లి రమేష్, గుండ్రు ఉప్పలయ్య, పైసా స్వామి, మాసపాక కనకయ్య, అబ్బి



నరసింహులు, యాదగిరి, కర్రే పద్మారావు, ముక్కెర ఇస్తారి, మొక్కేర అశోక్, గడ్డమీది మల్లేష్, మన్నే హేమంత్ కుమార్, లింగాల కరుణాకర్, సురేష్ లతో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ దుబారా చేయవద్దు.. పిల్లల చదువుకు ఉపయోగించాలి



– రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, జనవరి 11 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7 మండలాల లబ్ధిదారులకు వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కులను రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పంపిణీ చేశారు. 330 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులును అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి చెక్కుల మండల రెవెన్యూ అధికారులు అందిస్తున్నారని ఈసారి మీతో సమావేశం కావడానికి నేనే చెక్కుల పంపిణీ కార్యక్రమం తీసుకున్నాం అన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల తీసుకున్న వారు దుబారా చేయవద్దని పిల్లల చదువులకు ఉపయోగించాలన్నారు. 330 చెక్కులకు 3 కోట్ల, 30 లక్షల, 38 వేల 240 రూపాయలు చెక్కుల రూపంలో అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం అన్నారు.



2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ పూర్తి చేశామన్నారు. సన్న వడ్ల కు 500 బోనస్ ఇస్తున్నాం, ఆరోగ్య శ్రీ 5 నుండి10 లక్షలకు పెంచుకున్నాం అని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని పారదర్శకంగా ఇల్ల కేటాయింపు జరుగుతుందన్నారు. రైతు భరోసా ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయించాం అని గుట్టలు, పుట్టలు, కొండలకు కాకుండా పంట వేసే యోగ్యం ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించాం అన్నారు. భూమి లేని రైతు కూలీలకు 12 వేలు ఇస్తున్నాం, గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం అన్నారు. కొత్త కార్యక్రమాలు తీసుకొస్తున్నం అని మహిళా సంఘాల నుండి 600 బస్సులను కొనుగోలు చేస్తున్నాం అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి నేను పరిష్కారం చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న,వైస్ చైర్మన్ అనిత, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, కౌన్సిలర్లు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీవోలు, ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



చేర్యాల ప్రజాజ్యోతి :

పట్టణ కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు తాడెం రంజిత ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకు గారి స్వరూప రాణి, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరాల మల్లన్న దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్స్ స్టిట్ లైట్స్

– ప్రారంభించిన శ్రీనివాస్ రెడ్డి



తొగుట జనవరి 11( ప్రజా జ్యోతి ):

మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో సింగరాల మల్లన్న దేవాలయం వద్ద 23 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు చేపట్టిన నిర్మాణ పనులు ఐమాక్స్ లైట్స్, స్టీట్ లైట్స్ ను దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి శనివారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుకున్న భక్తులకు కోరికలు తీరుస్తూ కొంగు బంగారం గరమైన సిగరాల మల్లన్న ఆలయానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ఆక్కం స్వామి,మాజీ సర్పంచ్ చిలివేరి రాంరెడ్డి, మల్లారెడ్డి, నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి,పంది రాజు,సోలిపేట ప్రసాద్ రెడ్డి,కొంగరి రవి,మహిపాల్ రెడ్డి,ప్రవీణ్ ,షఫీ తదితరాలు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ సాగర్ ఘటన పై మంత్రి పొన్నం తీవ్ర ధ్రిగ్భాంతి

సిద్దిపేట( ప్రజా జ్యోతి )



సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం కొండ పోచమ్మ సాగర్ ప్రాజెక్టు లో గల్లంతైన 5 గురు మృతి చెందడం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ధ్రిగ్భాంతి ని వ్యక్తం చేశారు. సహాయక చర్యల్లో భాగంగా గల్లంతైన యువకుల మృతదేహాలు బయటకు తీశారు. మృతి చెందిన వారికి సంతాపాన్ని వ్యక్తం చేశారు. పండగపూట తీవ్ర విషాదంలో మునిగిన ఆ కుటుంబాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అయోధ్య రాముని చిత్రం వేసిన రామకోటి రామరాజు

**– అవాలతో అద్భుత బాలరాముని చిత్రం ఆవిష్కరణ**
**– కోట్లాది హిందువుల ఆరాధ్యదైవం అయోధ్యరాముడు**



**రాయపోల్ జనవరి, 11 ప్రజా జ్యోతి**

కోట్లాదిహిందువుల ఆరాధ్యదైవం అయినటువంది అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్టించి నేటికీ సంవత్సరం పూర్తి అయిన శుభ సందర్భంగా అవాలను ఉపయోగించి బాలరాముని అద్భుత చిత్రాన్ని చిత్రించి శనివారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తనకున్న అపారమైన రామభక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు అయోధ్య రాముని భక్తి శ్రద్దలతో కోట్లాది మంది భక్తులు దర్శించు కుంటున్నారన్నారు. శాశ్వతమైనది రామనామం ఒక్కటే అన్నారు. ప్రతి రోజు రామనామ స్మరణ చేయాలి, రామకోటి నామాన్ని లిఖించి తరించాలని పిలుపునిచ్చారు.

# ప్రజాజ్యోతి క్యాలెండర్ నీ ఆవిష్కరించిన

**– కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 11:**

ప్రజాజ్యోతి దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాజ్యోతి దినపత్రిక చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు, శివ్వంపేట గ్రామ ప్రజలకు శివ్వంపేట మండల ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో దినదిన అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వారాల గణేష్, వంజరి గౌరీ శంకర్, దావూద్, బిజిలిపురం సత్తయ్య, వెంకటేష్, ఆంజనేయులు, బాసంపల్లి ప్రభు లింగంగౌడ్, ఈసారపు రాజు గౌడ్, ఆచారి, మల్లేష్, సోను, మహేష్, కార్తీక్, అంజి, ఉన్నారు,

# అయ్యో బిడ్డలారా..! కొమురవెల్లి మల్లన్న దర్శనానికి బయలెల్లి






**– కొండపోచమ్మ సాగర్ లో నీట మునిగి ఐదుగురు మృత్యువాత**
**– సరదాకు దిగి ప్రమాదవశాత్తు కాలు జారి**
**– ప్రమాదం నుండి బయట పడిన ఇద్దరు యువకులు**
**– యువకుల మృతి పట్ల సీఎం దిగ్భ్రాంతి**
**– సిపి దగ్గరుండి పర్యావరణ, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలు వెలికితీత**

**మర్కూక్ జనవరి 11(ప్రజాజ్యోతి)**

సెలవు రోజు ఉండడంతో ఏడుగురు యువకులు బైక్ లపై కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వెళ్లారు. మార్గ మాధ్యలో కొండపోచమ్మ సాగర్ కనిపించడంతో అక్కడే ఆగి పోయారు. సరదాకు సాగర్ లో దిగి సెల్ఫీ పోటోలు తీసుకున్నారు. కొద్దిసేపు సరదా వారి ఐదుగురు యువకుల చావుకోచ్చింది..ఒకరికి కాలు జారి నీటిలో మునిగి పోవడంతో అతని రక్షించడానికి ఒకరోకరు ప్రయత్నం చేసి ఐదుగురు నీటీలో మునిగి మృత్యువాత పడగా ఇద్దరు ప్రమాదం నుండి బయట పడిన సంఘటన సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఏడుగురు యువకులు ఐదుగు ధనుష్(20), పోటోగ్రాఫర్ గా పనిచేస్తున్నారు. తన తమ్ముడు లక్కీ (17), పాలిటెక్నిక్ వేస్తున్నారు. వీరు ముషిరాబాద్ ,దినేష్ (17),డిప్లమా కవాడిగూడ, తాయిలు(20), జతిన్(17) చింతల బస్తీ, మృగంగ్, ఇబ్రాహీం లు స్నేహితులు. శనివారం సెలవు కావడంతో సిద్దిపేట జిల్లాలో కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వెళ్లుదామని ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో బైక్ లపై బయలు దేరారు. మార్గ మధ్యలో మర్కూక్ మండలంలో కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు కనిపించడం వల్ల సాగర్ పైకి వెళ్లారు. ఈత కోసం సరదాకు ప్రాజెక్టులోకి ఏడుగురు దిగారు. కొంత సేపు పోటోలు దిగుతూ సరదాగా గడిపారు. దీంతో ఒకరు ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో మునిగిపోగా ఒకరిని కాపాడ పోయి మిగతా వారు నీట మునిగారు. మొత్తం ఐదుగురు నీట మునిగిపోగా ఇద్దరు ప్రమాదం నుండి బయట పడ్డారు. నీట మునిగిన విషయం తెలుసుకున్న గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, ములుగు, వర్గల్, మర్కూక్ ఎస్ఐలు ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం



గల వివరాలను ఇద్దరు యువకులను అడిగి తెలుసుకుని సిపి అనురాధకు సమాచారం అందించారు. వెంటనే సిపి అనురాధ హుటాహుటిన కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు కు చేరుకున్నారు. ప్రాజెక్టులో నీట మునిగిన యువకుల కోసం కొంతసేపు వెతికారు. గజ ఈతగాళ్ల సహాయంతో మద్యాహ్నం నుండి రాత్రి వరకు గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఐదుగురు యువకుల మృతదేహాలను ప్రాజెక్టు నుండి బయటకు తీశారు. అప్పుటికే యువకుల కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. యువకుల మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు బోరున విలపించారు. కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పండుగ పూట ఐదుగురు యువకులు నీట మునిగి మృత్యువాత పడడం వల్ల జిల్లాలో విషాదఛాయలు అలుముకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం కొండపోచమ్మ ప్రాజెక్టులో ఐదుగురు యువకుల మృతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు దగ్గరుండి పరిస్థితిని పర్యవేక్షించాలని, తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, జనవరి 11 (ప్రజా జ్యోతి):**

హుస్నాబాద్ పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ భవనంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా ఏర్పాటు చేసిన పల్లె రుచులు ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ క్యాంటీన్ ను శనివారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. క్యాంటీన్ లో వివిధ రకాల ఆహార పదార్థాలను రుచి చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను ప్రారంభిస్తుందన్నారు. ఆరోగ్య కరమైన నాణ్యమైన ఆహారపదార్థాలు అందించాలన్నారు. మహిళా సంఘాల గౌరవాన్ని పెంచే విధంగా ఈ క్యాంటీన్ నడవాలన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. మహిళా సంఘాలు దీనిని ఉపయోగించు కోవాలన్నారు.



మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడడానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఆర్టీసీ లో 600 బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తున్నాం అని తెలిపారు. సోలార్, కొల్ల పెంపకం, పట్టు పరిశ్రమ తదితర వాటిని మహిళా సంఘాలు ఉపయోగించు కోవాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా అక్కా చెల్లెలు ముగ్గుల పోటిలతో పాటు మీ జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉండేలా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ లింగమూర్తి, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ అయిలేని అనిత, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీవో రామ్మూర్తి, తాసిల్దార్ రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**- మృతుల కుటుంబాలకు ప్రతాప్ రెడ్డి పరామర్శ**

**మర్కూక్ జనవరి 11(ప్రజాజ్యోతి )**



కొండపోచమ్మ సాగర్ సందర్శనకు వచ్చి ఏడుగురు యువకులు ఐదుగురు యువకులు ప్రమాదవశాత్తు సాగర్ లో పడి మృతిచెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేశారు, మృతి చెందిన కుటుంబాలు శోకసముద్రంలో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని అన్నారు, సాగర్ సందర్శనకు వచ్చినప్పుడు వారికి ప్రికాషన్స్ ఇవ్వకపోవడం, అక్కడ సరైన సెక్యూరిటీ లేకపోవడం, పెట్రోలింగ్ చేయకపోవడం వల్లనే ఈ తప్పిదం జరిగిందన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమని కాంగ్రెస్ అసమర్ధ ప్రభుత్వానికి నిదర్శనం అన్నారు. దీనికి పూర్తి నైతిక బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. గతంలోని కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సాగర్ కట్టచుట్టు ఒక ఎస్సై తో పాటు పదిమంది కానిస్టేబుల్ ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ చేస్తూ సందర్శనకు వచ్చే ప్రజలను అప్రమత్తం చేస్తుండే వారన్నారు మరియు సెక్యూరిటీ కూడా పూర్తిస్థాయిలో బాధ్యతలు వహించేది అన్నారు ఇంత పెద్ద ఎత్తున ఐదుగురు చనిపోవడం ఇది మొదటిసారి అని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఒకటే కుటుంబం నుండి ఇద్దరు అన్నదమ్ములు చనిపోవడంతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయని తెలిపారు, చనిపోయిన ఒక్కొక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కోటి రూపాయల ఎక్స్గ్రేషియా తక్షణమే అందించాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు వారి కుటుంబాలను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించి ఎక్స్గ్రేషియా అందించాలని వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు అంతేకాకుండా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని సరైన సెక్యూరిటీ పెంచి ఇక్కడ ఒక ఎస్ఐ తోపాటు కొంతమంది కానిస్టేబుల్స్ ని పెట్టి కొండపోచమ్మ సాగర్ సందర్శనకు వచ్చే ప్రజలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వంటేరు ప్రతాప్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు అంతేకాకుండా మొన్నటికి మొన్న మల్లన్న సాగర్ లో కూడా ఇద్దరు ప్రమాదవశాత్తు పడి మృతి చెందిన జరిగింది అక్కడ కూడా సెక్యూరిటీ పెట్టి వారికి ప్రికాషన్స్ ఇవ్వాలని వంటేరు ప్రతాపరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలని వారిని ఆదుకోవాలని మృతి చెందిన కుటుంబ సభ్యుల తరఫున వంటేరు ప్రతాపరెడ్డి కోరారు

# శభాష్ పోలీస్.. కానిస్టేబుల్ ఉదార స్వభావానికి ప్రజలు ప్రశంసలు

**- ప్రజలకు పోలీసుల సేవలు మరింత చేరువ కావాలి...**

**- బాలానగర్ సిఐ నరసింహారాజు...**

**బాలానగర్, జనవరి 11 (ప్రజా జ్యోతి) :**




తమది కరుడు గుండెలే కావు.. ఆపద వస్తే ఆదుకునే మంచి మనసు అని బాలానగర్ పోలీసు కానిస్టేబుల్ ఒకరు నిరూపించారు. బాలానగర్ పెట్రోల్ వాహనం లో విధులలో ఉన్న కానిస్టేబుల్ కె. రవీందర్ ఉదార స్వభావానికి స్థానిక ప్రజలు శభాష్ అన్నారు. శనివారం ఉదయం విధులు నిర్వహిస్తుండగా డైల్ 100 కాల్ రాగ వెంటనే అక్కడికి చేరుకొని చూడగా ఓ భిక్షాటన చేసే వృద్ధుడు అపస్మారక స్థితిలోపడి ఉన్నాడు. సమయస్ఫూర్తితో వ్యవహరించి కానిస్టేబుల్ కె. రవీందర్ వెంటనే బాటిల్ నీళ్లతో అపస్మారక స్థితిలో ఉన్న ఆ వృద్ధుని మొహం పై చెల్లి తట్టి లేపి ఆహారం అందించాడు. ఇది గుర్తించిన స్థానిక ప్రజలు ఆయన చేసిన సేవ చూసి ఆ వృద్ధుని పాలిట దేవుడిలా వచ్చావని ప్రశంసల జల్లు కురిపించారు. సమాచారం తెలుసుకున్న బాలానగర్ సిఐ నర్సింహా రాజు, ఎస్ఐలు రాంనారాయణ్, హాజీ మియా తోకలిసి కానిస్టేబుల్ రవీందర్, హెచ్.జి వీర స్వామిని షాల్వాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావాలన్నారు. పోలీసులు అందించే సేవలను ప్రజలకు విధిగా తెలియచేయాలన్నారు.

# జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ క్యాంటీన్ కుంభకోణంపై వెంటనే చర్యలు తీసుకోవాలి...నాగరాజ్ యాదవ్

**కూకట్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :**



గత మూడు సంవత్సరాల్లో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ క్యాంటీన్ టెండర్ ఎక్స్టెన్షన్ ప్రక్రియలో జరిగిన లాలాదేవిల అవకతవకలలో జేఎన్టీయూహెచ్ అధికారులు అనేకమంది ఉన్నారని స్టేట్ ఆల్ యూనివర్సిటీస్ కో-కన్వీనర్ నాగరాజ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ ఈ కుంభకోణం దాదాపు కోటికి పైన ఉంటుందని ప్రాథమిక అంచనా అని, ముఖ్యంగా ఓ మాజీ విసి ఆదేశాలతో ప్రస్తుత యూనివర్సిటీ ఉన్నతాధికారి కేంద్రంగా ఈ వ్యవహారం అంతా నడిచిందని అన్నారు. అధికారి స్థాయి బట్టి పర్సెంటేజీలుగా డబ్బులను పంచుకోవడం జరిగిందని, ఈ కుంభకోణంతో ప్రభుత్వ విశ్వవిద్యాలానికి తీవ్ర ఆర్థిక నష్టం జరిగిందని అన్నారు. ఏబీవీపీ దగ్గర స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని, వెంటనే విచారణ జరిపించి టెండర్ కి సంబంధించిన మొత్తం డబ్బులను రికవరీ చేసి ఈ కుంభకోణం వ్యవహారంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్క అధికారి పైన కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఏబీవీపీ ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు.

## క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఖులీ ఖుతుబ్ షా వర్ధంతి



**నాగర్ కర్నూలు,జనవరి 11 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కాంప్లెక్స్ సమీపంలో కలాం చౌక్ వద్ద కలీ కుతుబ్ షా వర్ధంతి సందర్భంగా శనివారం ఖులీ ఖుతుబ్ షా చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ మొట్టమొదటి రాజులుగా కులీకుతుబ్ షాహీలు 175 సంవత్సరాలు పరిపాలించారని,వీరి పాలనలోనే అక్కన్న,మాదన్నలు మంత్రులుగా ఉండే వారిని భక్త రామదాసు వీధి కాలంలోనే జీవించారని శ్రీరామ నవమికి భద్రాచలం దేవస్థానానికి తలంబ్రాలు పంపించేవారని అన్నారు. గోల్కొండ రాజ్యం చరిత్ర భారత దేశంలో ప్రాముఖ్యత సంపాదించుకుందని, భాగ్యనగరాన్ని నిర్మించిన గొప్ప నాయకుడని తెలంగాణలో చార్మినార్, పురాణాపూర్,గోల్కొండ కోటలు నిర్మించి జాతికి అంకితం చేశారని కొనియాడారు.కార్యక్రమంలో క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకుడు వాసు రాఘవేందర్, జిల్లా అధ్యక్షుడు కేపీ ప్రసాద్,వహీద్ ఖాన్, నిజాముద్దీన్,న్యాయవాది అబ్దుల్ హమీద్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు కాజా బాబా, సయ్యద్ షఫీ,సుల్తాన్,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ




**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 11 ( ప్రజా జ్యోతి )**

ఎల్బీనగర్ జోన్ డిసిపి సిహెచ్. ప్రవీణ్ కుమార్ ఆయన కార్యాలయంలో ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ప్రజా జ్యోతి రిపోర్టర్ దార్ల.శ్రీనివాస్ తో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జ్యోతి దినపత్రిక నిత్య నూతనంగా వార్త కథనాలను ప్రచురిస్తూ ప్రజల మన్ననలు అందుకుంటుందని,ప్రజా సమస్యలే పరిష్కారంగా ప్రజా జ్యోతి దినపత్రిక ముందుకు సాగుతూ వినూత్న కథనాలు ప్రచురిస్తూ ప్రజలందరికీ చేరువ కావాలని డీసీపీ ప్రవీణ్ కుమార్ ఆకాంక్షించారు.

## కెపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు...

**- గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేసిన శేరి సతీష్ రెడ్డి...**



**కూకట్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కల్చరల్, వెల్ఫేర్, స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ జ్ఞాపకార్థం ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. పీజేర్ ముగ్గుల పోటీ కార్యక్రమం శేరి మమతా, సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.ముగ్గుల పోటీ కార్యక్రమంలో మహిళలు సంతోషం గా పాల్గొని వారి వారి ఆలోచనలకు అనుగుణంగా వివిధ రకాల ముగ్గులు వేశారు. ఈ పోటీలలో ఒకటి నుంచి ఆరు వరకు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లు బహు కరించారు. ఈ కార్యక్రమంలో రేష్మ, లక్ష్మి, జోజమ్మ, మారుతి, తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంజీవరావు, రాజేష్ గౌడ్, ఫణింద్ర కుమార్, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు



**కూకట్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :**

జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు ఓ ప్రకటనలో తెలిపారు. బండారు అస్పత్రి ఆధ్వర్యంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుశ్రుత్ పర్యవేక్షణలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో చాలామంది జర్నలిస్టు వృత్తిపరమైన ఒత్తిడిలకు లోనై గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత గుండె సంబంధిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా ఈసీజీ, 2డి ఈకో, ఆర్ బి సి లతోపాటు అవసరమైన ఇతర వైద్య పరీక్షలను నిర్వహిస్తారని తెలిపారు. వివేకానంద నగర్ లోని బండారు ఆసుపత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. జర్నలిస్టులు దీనిని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలను చేయించుకోవాలని కోరారు.

# రమ్య గ్రౌండ్ లో పాడైపోయిన నడక దారిని పునర్నిర్మానం చేపడతా...

**- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు...**

**కూకట్ పల్లి, జనవరి 11 (ప్రజా జ్యోతి) :**



రమ్య గ్రౌండ్ లో పాడైపోయిన నడకదారిని, వాకర్స్ కు ఏలాంటి ఇబ్బంది కలగకుండా తన సొంత నిధులతో పునర్నిర్మాణం చేపడతానని కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ పరిధిలో ఉన్న మూడో ఫేసు రమ్య గ్రౌండ్లో వాకింగ్ ట్రాక్ వేసి సుమారుగా 15 సంవత్సరములు దాటిపోయిందని, వాకింగ్ ట్రాకు పాడైపోయి వాకింగ్ చేయటానికి వీలు లేకుండా మట్టి పెరుగుపోయి ఉన్నందున ఆ వాకింగ్ ట్రాక్ ను పునర్ నిర్మించి ఉపయోగకరంగా చేయండి అని కాలనీ వాసులు కార్పొరేటర్ వద్దకు వెళ్లి వివరించారు. కార్పొరేటర్ వెంటనే స్పందించి వాకింగ్ ట్రాక్ ని పరిశీలించి వారు తమ సొంత ఖర్చులతో నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలనీ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు కట్టా నరసింగరావు, కాముని నర్సింహారెడ్డి, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, జాలారి శివ, నారాయణ రావు, రవీందర్ రెడ్డి, కొండారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్

**- పల్లెటూళ్ళే క్రీడలకు పుట్టినిల్లు**

**- షాద్ నగర్ బీఆర్ఎస్ యువనేత వై. రవీందర్ యాదవ్**

**- తొమ్మిది రేకుల ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన యువ నేత రవి**

**కేశంపేట జనవరి 11 (ప్రజా జ్యోతి)**



క్రీడలకు పుట్టినిల్లు పల్లెటూర్లు అని ఏ క్రీడ మొదలైన ముందుగా పల్లెటూర్లలోనే పుడుతుందని షాద్ నగర్ బీఆర్ఎస్ యువనేత, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు. కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ లంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మ్యాచ్ కు ముందు రవీందర్ యాదవ్ బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులను ఉత్తేజపరిచారు. అనంతరం మాట్లాడుతూ.. పల్లెటూర్లలో యువత సంక్రాంతి సందర్భంగా చేసే కోలాహలం గురించి చెప్పడం వర్ణతీతం అని అన్నారు. క్రీడలు స్నేహపూర్వకంగా ఆడుతూ గత చిన్ననాటి స్మృతులను నెమరు వేసుకుంటూ పండగ వాతావరణాన్ని సృష్టించడం జరుగుతుందని, అదే విధంగా స్నేహభావాన్ని పెంపొందించి దేహ దారుడ్యానికి ఎంతో ఉపయోగపడేలా క్రీడలు టోర్నమెంటులు యువత చేపట్టడం అభినందనీయమని అన్నారు. యువతకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటయని అన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంక్రాంతి పండుగను ఉద్దేశించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు తాజా మాజీ సర్పంచి సావిత్రి బాలరాజు గౌడ్ నవీన్ కుమార్ మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, నాయకులు భూపాల్ రెడ్డి,, జమాల్ ఖాన్, సాజిద్, జగన్మోహన్ రెడ్డి, గణేష్ గౌడ్, వెంకటేష్ ఆయా గ్రామాల యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు

# ముగ్గుల పోటీలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ బలగం మూవీ ఫేమ్ సంజయ్






**శేరిలింగంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని బి కె ఎనక్లేవ్ కాలనీ లో కె కె డిజిటల్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, బలగం మూవీ ఫేమ్ సంజయ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముగ్గుల ను తిలకించి ,మహిళ సోదరీమణులను అభినదించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...సంక్రాంతి సంబురాలలో మహిళ సోదరీమణులు భాగస్వాములు కావడం అభినం దనీయం అని,మన సంస్కృతీ సంప్రదాయాలను,సంక్రాంతి పండుగ విశిష్టత ను నేటి తరం వారికి తెలియచేయడం ఈ ముగ్గుల పోటీ ప్రత్యేకత అని ,దీనిని నిర్వహించిన కె కె డిజిటల్ వారు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా అభినందనీయమని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. సంక్రాంతి వాతావరణం ముందే వచ్చినట్టు కనిపిస్తుందని, సంక్రాంతి పండుగను పల్లె వాతావరణం ను ప్రతి బింబించేలా ఈ ముగ్గులు ఎంతగానో గొప్పగా వర్ణించారు అని,సంక్రాంతి పర్వదినం ను ప్రతిబింబించేలా చిత్రపటం తో కూడిన వేసిన ముగ్గులు ఎంతగానో ఆకట్టుకున్నాయి అని వాటి ని వేసిన వారిని ప్రత్యేకంగా అభినదించడం జరిగినది.అదేవిధంగా చూడ చక్కని ముగ్గులు వేయడం చాలా గొప్ప విషయం అని,ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు పిఎసి చైర్మన్ గాంధీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించిన కె కె డిజిటల్,మహిళ కమిటీ సభ్యులను పిఎసి చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చంద్రిక ప్రసాద్ గౌడ్, నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సుప్రజ, నరేష్,శివ,శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, చందు,కల్పన,లత, లక్ష్మీ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి

**– బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్**

**– చేవెళ్ల లైబ్రరీలో పుస్తకాల వితరణ**



**చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనపురం శశిపాల్ సూచించారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని గ్రంథాలయానికి ప్రముఖ కవులు, రచయితలకు చెందిన దాదాపు 80 పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ ప్రతి ఒక్కరికి పుస్తక పఠనం తప్పనిసరి అని తెలిపారు. ప్రస్తుత సమాజంలో యువత ఫోన్లలో ఎక్కువగా గడుపుతూ విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో గొప్ప వ్యక్తులుగా ఎదగాలంటే జ్ఞాన సంపద అవసరమని, పుస్తక పఠనం ద్వారానే అది సాధ్యపడుతుందని వివరించారు. పుస్తకాలు చదివితే సమాజంలో ప్రతి అంశంపై అవగాహన వస్తుందని చెప్పారు. సమస్యలు ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ఫోన్లలో రీల్స్, వీడియోలు చూడటం తగ్గించి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# హత్య కేసులో నిందితులను అరెస్టు చేసిన మియాపూర్ మాదాపూర్ ఎస్ఓటి పోలీసులు

**శేరిలింగంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి):**



మియాపూర్ పోలీసులు, ఎస్ఓటీ మాధాపూర్ సిబ్బంది నిజాయితీగా ప్రయత్నించి హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. 05.01.2025న ఉదయం 8.30 గంటలకు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్‌లో ఒక హత్య కేసు జరిగిందని ఫిర్యాదు అందింది. 4/5-1-2025న జరిగిన సంఘటనలో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు మృతుడి తలపై సిమెంట్ ఇటుకతో కొట్టి హత్య చేశారు.దీని కారణంగా ఆయన తలకు గాయమై అక్కడికక్కడే మరణించారు.పై ఫిర్యాదు ఆధారంగా క్రైమ్ నంబర్ 27/2025 యు/ఎస్ 103(1) బి ఎన్ ఎస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మరణించిన వ్యక్తి దాదాపు 15 రోజుల క్రితం, అతను ఒంటరిగా జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి హఫీజ్‌పేట్ ప్రాంతంలో అక్కడక్కడ ఉండి హఫీజ్‌పేట్ రైల్వేలో నిద్రిస్తున్నాడు.స్టేషన్,ఇతర ప్రదేశాలలో కూలీగా పనిచేస్తూ,అతను క్రమం తప్పకుండా హఫీజ్‌పేట లేబర్ అడ్డాకు కూలీ పని కోసం వెళ్లేవాడు. నిందితులు కర్ణాటక నుండి జీవనోపాధి నుండి వచ్చి పని కోసం లేబర్ అడ్డాకు వచ్చేవారు. 3-1-2025న ఉదయం ఎప్పటిలాగే ఏ 1 నుండి ఏ 3 వరకు నిందితులు హఫీజ్‌పేట లేబర్ అడ్డాకు వెళ్లారు.అదే రోజు మృతుడు కూడా పని కోసం అక్కడికి వెళ్లాడు.వారికి పని లేకపోవడంతో, మృతుడు నిందితుడు ఏ 1 వద్దకు వెళ్లి తాను మహారాష్ట్ర రాష్ట్రానికి చెందినవాడినని చెప్పి తనను తాను పరిచయం చేసుకున్నాడు,ఏదైనా కూలీ పని ఉంటే అందించమని కోరాడు, మృతుడికి మరాఠీ తెలుసు కాబట్టి, మృతుడు నిందితుడు ఏ 1 కి దగ్గరయ్యాడు.ఆ రోజు మృతుడు నిందితుడు ఏ 1 నుండి ఏ 3 వరకు లేబర్ అడ్డా వద్ద ఉన్నాడు.వారికి పని లేకపోవడంతో, నిందితుడు ఏ 3 తన ఇంటికి తిరిగి వచ్చాడు, అయితే నిందితుడు ఏ 1, ఏ 2 లేబర్ అడ్డా వద్ద వేచి ఉన్నారు.మృతుడు కూడా వారితోనే ఉన్నాడు. రాత్రి 7.30 గంటల ప్రాంతంలో.నిందితులు ఏ 1, ఏ 2 ఇద్దరూ మద్యం తాగాలని అనుకున్నారు, కానీ వారి వద్ద డబ్బు లేకపోవడంతో, వారు మృతుడిని మద్యం ఏర్పాటు చేయమని అడగాలని ప్లాన్ చేశారు, తదనుగుణంగా వారు మరణించిన వ్యక్తిని మద్యం కోసం అడిగినప్పుడు,అతను కూడా తన అసమర్థతను వ్యక్తం చేశాడు, తన వద్ద డబ్బు లేదని చెప్పాడు, అయితే నిందితులు ఏ 1, ఏ 2 మరణించిన వ్యక్తికి తన మొబైల్ ఫోన్‌ను తాకట్టు పెట్టి మద్యం తీసుకోవాలని సూచించారు, మరణించిన వ్యక్తికి క్రమం తప్పకుండా మద్యం తాగే అలవాటు ఉన్నందున, నిందితులు ఏ 1, ఏ 2 చేసిన ప్రతిపాదనలకు అతను అంగీకరించాడు. నిందితులు ఏ 1, ఏ 2 ఇద్దరూ మృతుడితో పాటు ఒక దుకాణానికి వెళ్లి మృతుడి మొబైల్‌ను తాకట్టు పెట్టి డబ్బు తీసుకున్నారు.ఆ డబ్బుతో వారు మద్యం కొనుగోలు చేసి తాగి చెల్లాచెదురుగా వెళ్లారు.మరుసటి రోజు అంటే 4-1-2025 ఉదయం ఎప్పటిలాగే %గా%1 నుండి %గా%3 వరకు నిందితులు చెప్పిన లేబర్ అడ్డాకు వెళ్లి తమ పనికి వెళ్లారు.సాయంత్రం 6.00 నుండి 7.00 గంటల మధ్య పని తర్వాత, నిందితులు ఏ 1, ఏ 2 హఫీజ్‌పేట రైల్వే స్టేషన్‌కు తిరిగి వచ్చారు. వారిద్దరూ పార్కింగ్ స్థలంలో కూర్చుని మద్యం సేవిస్తున్నారు.ఆ సమయంలో మద్యం సేవించిన మృతుడు మత్తులో వారి వద్దకు వెళ్లి,వారు తన మొబైల్ ఫోన్‌ను విడుదల చేయలేదని,మద్యం సేవించారని ప్రశ్నించాడు.ఈ విషయంలో వారి మధ్య వాగ్వాదం జరిగింది.మృతుడు గొడవపడి చేతులతో, చెప్పులతో కూడా కొట్టాడు.దీంతో నిందితుడు ఏ 1, ఏ 3ని రైల్వే స్టేషన్‌కు పిలిచాడు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో నిందితుడు ఏ 3ని రైల్వే స్టేషన్‌కు పిలిపించాడు. నిందితుడు ఏ 1, ఏ 2లను ఎందుకు కొట్టావని ప్రశ్నించాడు.కానీ మృతుడు ఏ 3ని బలవంతంగా లాక్కెళ్లాడు. అతనిపై కూడా దాడి చేశాడు.మళ్ళీ మృతుడితో గొడవ జరిగింది.నిందితుడు ఏ 1 నుంచి ఏ 3 వరకు అతని కాలర్ పట్టుకుని కచ్చా రోడ్డుకు ఈడ్చుకెళ్లారు. లైటింగ్ లేకపోవడంతో పోలీసులు అతనిని పట్టుకున్నారు.ఆ సమయంలో మృతుడి చెప్పులు కచ్చా రోడ్డుపై పడి ఉన్నాయి,మృతుడి వైఖరిని చూసి నిందితుడు ఏ 1 అతన్ని కొట్టి నెట్టాడు, దీనివల్ల మృతుడు ఏ 3 ఇద్దరూ కచ్చా రోడ్డుపై పడిపోయారు.ఇద్దరికీ స్వల్ప గాయాలు అయ్యాయి,మళ్ళీ మృతుడు నిందితుడు ఏ 1 నుండి ఏ 3 వరకు వారి అంతు చూడాలని సవాలు చేస్తూ వారిని ఓడించాడు,అప్పుడు అతను వారిపై దాడి చేస్తాడని భావించి, నిందితుడు ఏ 1 నుండి ఏ 3 వరకు అందరూ అతన్ని చంపాలని నిర్ణయించుకున్నారు. మృతుడిని విచక్షణారహితంగా కొట్టారు. మృతుడు కాచా రోడ్డుపై పడిపోవడంతో ఏ 3 అతన్ని నెట్టాడు, వెంటనే ఏ 1 దానిని సద్వినియోగం చేసుకుని సిమెంట్ ఇటుకను తీసుకొని అతని తలపై కొట్టడంతో అతని తలకు గాయం అయింది,మృతుడు మళ్ళీ మేల్కొన్నప్పుడు నిందితుడు %గా%2 అతన్ని నెట్టి మృతుడు కిందపడి అక్కడికక్కడే మరణించాడు.మృతుడి వివరాలు.. కేశవ్ బంగర్ తండ్రి జ్ఞానదేవ్ బంగర్, వయస్సు 39 సంవత్సరాలు కార్మికుడు, హఫీజ్‌పేట, స్వగ్రామం సరుక్వాడి,ధరూర్ తాలూకా,జిల్లా మహారాష్ట్ర రాష్ట్రం గా గుర్తించారు.

# స్టూడెంట్ ఫర్ సేవ కన్వీనర్ గా కావలి శివ ఎన్నిక



**చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):**

ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ ఎస్ఎఫ్ఎస్ (స్టూడెంట్ ఫర్ సేవ) కన్వీనర్ గా చేవెళ్ల మండలం ధర్మసాగర్ గ్రామానికి చెందిన కావలి శివ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శివ మాట్లాడు తూ... నాపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చిన శంషాబాద్ విభాగ్ శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో విద్యార్థి సమస్యల పై పోరాడుతానని, విద్యార్థులకు సమస్యలు వస్తే ఊరుకునేది లేదని వెల్లడించారు.

# దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి: చందానగర్ పోలీస్



**శేరిలింగంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి):**

సంక్రాంతి పండుగ వేల ఇక్కడ నివసిస్తున్నట్టువంటి పొరుగూరు వారు తమ సొంత ఊర్లకు వెళ్తున్న సందర్భంగా ప్రజలు దొంగల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చందానగర్ పోలీస్ వారు ప్రజలను సూచిస్తున్నారు.సైబరాబాద్ కమిషనరేట్, మాదాపూర్ జోన్,చందానగర్ పోలీస్ వారు ప్రజలు అప్రమత్తంగా, అవగాహనతో ఉండాలని చందానగర్ వాసులకు తెలియజేసేందుకు గుడ్ సిటిజన్ అవార్డు గ్రహీత దొంతి సత్యనారాయణ గౌడ్,ఆయన కుమారుడు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంతి కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో ఆటోకు జాగ్రత్తలు కలిగినట్టువంటి ఫ్లెక్సీలను, సౌండ్బాక్స్‌ను వారి సొంత కర్చుతో అమర్చి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు నివాసం ఉంటున్న వీధుల్లో మరియు రద్దీ ప్రదేశాలలో ఆటోను డ్రైవరు సహాయంతో తిప్పించడం జరుగుతుంది, ఈ యొక్క కార్యక్రమాన్ని చందానగర్ పోలీస్ స్టేషన్ నందు సి.ఐ. పాలవెల్లి,డి.ఐ.రవికుమార్ ఆదేశాల మేరకు ఎస్. ఐ. ఆంజనేయులు సమక్షంలో ఆటోను చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు నివాసం ఉంటున్న వీధుల్లో మరియు రద్దీ ప్రదేశాలలో ఆటోను తిప్పించడం కోసం పైన తెలిపిన పోలీసు వారు ఆటోను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చందానగర్ ఎస్. ఐ. అంజనేయులు, క్రైమ్ జందార్లు శ్రీనివాస్ రెడ్డి,సాదిక్ అలీ, పద్మనాథంలతో పాటు గుడ్ సిటిజన్ అవార్డు గ్రహీత దొంతి సత్యనారాయణ గౌడ్ ఆయన కుమారుడు శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొంతి కార్తీక్ గౌడ్, ఆనంద్ గౌడ్,నరేష్ తదితరులుపాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా ఈనెల ఆఖరి వరకు విడుదల

**శేరిలింగంపల్లి,జనవరి 11 (ప్రజాజ్యోతి):**

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల కోసం చేసిన దరఖాస్తు ల్లో ఏమైనా తప్పులు జరి గినా, పొరపాటున తప్పు డు సమాచారం ఎంటర్ చేశారా అనే విషయాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేస్తోంది. క్షేత్రస్థాయిలో సూపర్ చెక్ పేరుతో సర్వే నిర్వహిస్తున్నారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రజా పాలన కింద దరఖాస్తులు స్వీకరించారు.మరో వైపు ప్రభుత్వం విడుదల చేసిన యాప్ ద్వారా కూడా ఆన్ లైన్ లో అప్లికేషన్లను ప్రభుత్వం స్వీకరించింది.రాష్ట్రంలో 80 ,54,554 లక్షల దరఖాస్తులు అందాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల ను క్రాస్ చెక్ చేస్తున్నారు.ఇంటింటికి వెళ్లి సర్వే వివరాలు జల్లెడపడుతు న్నారు.68, 57, 216 మంది దరఖాస్తులను అధికారులు యాప్ ద్వారా సేకరించారు. సర్వే పూర్తన దరఖాస్తులను మరోసారి చెక్ చేయనున్నారు. 4 లక్షల ధరకాస్తులను హౌసింగ్ శాఖ అధికారులు సంబంధిత మండలాలకు, మున్సిపల్ అధికారులకు పంపారు. ఈ ధరకాస్తు దారుల ఇళ్లకు వెళ్లి నేరుగా దరఖాస్తులను క్రాస్ చెక్ చేయనున్నారు. ఇందిరమ్మ యాప్ లో నమోదు చేసిన వివరాలు సక్రమంగా ఉన్నాయా.. తప్పుడు సమాచారం ఇచ్చారా అనే విషయా లను పరిశీలిస్తారు. తప్పుడు సమాచారం నమోదైతే అందుకు



బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటారు.గ్రామ సభల ద్వారా లబ్దిదా రులను ఎంపిక చేస్తారు.జనవరి 10న నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టత ఇచ్చారు.ఇందిర మ్మ ఇళ్లతో పాటు రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయానికి ఉపయోగ మైన భూముల వివరాలను గ్రామసభల్లో ప్రకటించాలని కోరారు. ఇందిరమ్మ కమిటీలు లబ్దిదారులను ఎంపిక చేస్తాయి.జిల్లా ఇంచార్జ్ మంత్రులు ఇందిరమ్మ కమిటీలకు ఆమోదం తెలిపారు.జనవరి నెలాఖరుకు లబ్దిదారుల జాబితాను ప్రకటించ నున్నారు.

# కలెక్టరేట్లో ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు

**సంగారెడ్డి ,జనవరి 11,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బ్రిటిష్ వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయ స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న జయంతి వేడుకలు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లోఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిధి గా హాజరై ఒడ్డె ఓబన్న చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ,ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం కల్పించాలనే ఆశయంతో పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న అని అన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ఒడ్డె ఓబన్న పాత్ర అత్యంత ప్రభావ వంతమైందని గుర్తుచేశారు. నిరంకుశ బ్రిటిష్ పాలనను ఎదిరించి తన ప్రజల హక్కుల కోసం ఆత్మవిశ్వాసంతో పోరాడిన ఓబన్న వంటి నాయకుల జీవితం ప్రతి ఒక్కరికీ ఒక గొప్ప ప్రేరణ అని ఆమె అన్నారు. తన సామాజిక వర్గాన్ని గుర్తించి, వారికి గౌరవం తీసుకురావడానికి ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన జీవితం నుంచి అందరూ స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. బలహీనవర్గాల హక్కుల కోసం ఆయన చేసిన కృషి గురించి యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థులకు ఒడ్డె ఓబన్న వంటి త్యాగధనుల త్యాగాలను




తెలుసుకొని, దేశసేవకు అంకితమవ్వాలని పేర్కొన్నారు .బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సహాయ బి సి సంక్షేమాధికారి కె . భాగ్యలక్ష్మి , జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు వరికుప్పల లింగయ్య ,సంఘం నాయకులు పల్లపుఅంజయ్య ,వి ఏం ఎల్ చక్రవర్తి ,శ్రీనివాస్ , జైరాం ,ఆంజనేయులు ,వివిధ సంఘాలనాయకులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జనవరి 11(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని కృషి కాలనీ సాయి బాబా నగర్ నందు కమ్యూనిటీ హాల్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 10లక్షల మంజూరు అయిన సందర్బంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి పనులను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి .అనంతరం కృషి కాలనీ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి హన్మంతన్నకు శాల్వాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు ప్రధాన కార్యదర్శి



విజయ భాస్కర్ రెడ్డి, మాజీ ప్రెసిడెంట్ మాజిద్ పాషా, రాజి రెడ్డి, వెంకట్ రెడ్డి, ఆనంద్, అంజి రెడ్డి, నర్స గౌడ్, సత్తి రెడ్డి, శాంతయ్య స్వామి, ప్రభాకర్, రామ్ రెడ్డి, మురళి, గోపాల్, సిద్ది రాములు, 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగ శ్రీధర్ రెడ్డి, హరి కిరణ్, ద్వారంపూడి నాగి రెడ్డి, నగేష్ రెడ్డి, గురువ రెడ్డి, కరణ్, రాజు చారి, యూసుఫ్, నాగేంద్ర, శ్యామ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## కల్హేర్ పాఠశాల సీ అర్. పి. నీ. విధుల నుంచి తొలగింపు. ఉత్తర్వులు జారీ. జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు.

**కల్హే ర్. 11.జనవరి. ప్రజా జ్యోతి..**

సంగారెడ్డి జిల్లా లోని నారాయణఖేడ్ నియోజకవర్గం. కల్హేర్ మండల కేంద్రమైన గత నెల పోలీసు కేసు నమోదై అరెస్ట్ అయిన. కల్హేర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సి అర్. పి శ్రీ రామ్ సంగయ్య ను పాఠశాల విధుల నుంచి తొలగిస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తొలగింపు ఉత్తర్వులు వెను వెంటనే అమలులోకి వస్తాయని చెప్పారు.కల్హే ర్ ఎం. ఈ. ఓ. కు తొలగింపు ఉత్తర్వులను పంపించి నట్లు తెలిపారు.

## లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ ఎన్నికల్లో గెలుపొందిన నాయకులు

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు**



**కుత్బుల్లాపూర్ జనవరి 11(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో లేజర్ బ్లేడ్ కంపెనీ యూనియన్ నాయకులు శ్రీశైలం గౌడ్ మర్యాద పూర్వకం గా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా యూనియన్ నాయకులను శ్రీశైలం గౌడ్ సన్మాంచి...తాను నిరంతరం మీకు అందుబాటులో ఉంటానని, కార్మికులకు ఏ సహాయం కావాలన్నా నేనున్నానని భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.కాంత రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను లక్ష్మణరావు , పరుశురాం , వెంకటయ్య , అశోక్, ఆంజనేయులు రమేష్ శివరాజ్, పి శ్రీనివాస్ , ప్రభాకర్ , శంకరయ్య, హాఫీజ్, నారాయణరెడ్డి, నరసింహారావు, వినోద్, కన్నయ్య, సుధాకర్ ,వెంకట స్వామి గౌడ్, విష్ణు రామ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 218 వ జయంతి ని జగద్గిరిగుట్ట వడ్డెర సంఘ నాయకులు ఘనంగా నిర్వహించినారు



**కుత్బుల్లాపూర్ జనవరి 11(ప్రజా జ్యోతి )**

జగద్గిరిగుట్ట ,లాస్ట్ బస్ స్టాప్ లో స్వతంత్ర సమరయోధుడు వడే ఓబన్న 218 వ జయంతి ని జగద్గిరిగుట్ట వడ్డెర సంఘ నాయకులు ఘనంగా నిర్వహించినారు,ఈ సందర్భముగా అన్నదానం కార్య క్రమము ఏర్పాటు చేసినారు ,ఈ కార్యక్రమములో నాయకులు ఎర్ర లక్ష్మయ్య ,ఇరగదిండ్ల వెంకటేష్,రేపన్ గిరిబాబు, మంజాల హనుమ య్య, యం ,హనుమంతు,తిమ్మయ్య,బొంత ఎల్లయ్య ,కె .నరసింహ ,బి .మల్లేష్ ,స్.రాజు తదితరులు పాల్గొన్నారు .

# గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

- లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలి
- అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం

సంగారెడ్డి , జనవరి11,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : -



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈ నెల 21 నుండి 24 వరకు పంచాయతీల పరిధిలో గ్రామ సభలను, మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ శనివారం ఐసీసీ మినీ సమావేశమందిరం లో సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ .12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి(ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. క్షేత్రస్థాయి సందర్శన జరిపి భూమి వ్యవసాయానికి యోగ్యమైనదా? కాదా? అన్నది నిర్ధారించాలని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, అలాగే గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రెవెన్యూ అధికారులతో కమిటీలను నియమించుకుని విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్ ఆధారంగా వ్యవసాయ యోగ్యమైన భూములను నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు. ఈనెల 20వ తేదీ లోపు క్షేత్రస్థాయి సందర్శన ప్రక్రియను పూర్తి చేయాలని గడువు విధించారు. 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వివరాలను వెల్లడిస్తూ, గ్రామ సభ ఆమోదం పొందిన మీదట సంబంధిత పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వ్యవసాయ కూలీ కుటుంబాలు ఆత్మీయ భరోసా పథకానికి అర్హులని కలెక్టర్ సూచించారు. లబ్ధిదారుల గుర్తింపులో ఎంపీడీవోలు, ఏపీవోలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేసే విషయంలోనూ క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా డూప్లికేట్, డబుల్ రేషన్ కార్డులు జారీ కాకుండా పకడ్బందీ పరిశీలన చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలన్నారు. అసంపూర్తిగా మిగిలి ఉన్న, టు బిహెచ్కె పనులు త్వరితగతిన పూర్తిచేసే విధంగా కాంట్రాక్టర్లతో మాట్లాడి పూర్తి చేయించాలన్నారు . ప్రతి గ్రామపంచాయతీలో లబ్ధిదారు వివరాలు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రదర్శించాలన్నారు.నిజమైన లబ్ధిదారులు ఎంపికలు పారదర్శకత పాటించాలన్నారు.గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలన్నారు. విమర్శలకు ఆస్కారం లేకుండా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను, గ్రామ సభలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి సందర్భంగా సేకరించిన వివరాలను, గ్రామ సభలో చేసిన తీర్మానాలను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. గ్రామసభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే సంబంధిత గ్రామాలు, వార్డుల ప్రజలకు ముందస్తుగా సమాచారం తెలియజేయాలని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులకు తావు లేకుండా గ్రామసభలు సాఫీగా జరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ ఆర్డీవోలు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగ కళాకారులకు ఉపాధి కల్పిస్తాము: మంత్రి జూపల్లి కృష్ణారావు

- కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు అండగా ఉంటుంది: టి యస్ యస్ చైర్మన్ : వెన్నెల గద్దర్

కుత్బుల్లాపూర్ జనవరి 11(ప్రజా జ్యోతి )



తెలంగాణ రాష్ట్రంలో గోస పడుతున్న నిరుద్యోగ కళాకారులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ఇప్పుడున్న సాంస్కృతిక సారధి పరిధి విస్తృతం చేసి అందరికీ న్యాయం జరిగేల చూస్తానని రాష్ట్ర ఎక్సైజ్, సాంస్కృతిక, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు, రవీంద్ర భారతి వేదికగా విధ్వంస జీవన విధానం - సాంస్కృతిక చైతన్యం అనే సదస్సును పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ఆడి పాడి గోసపడ్డ నిరుద్యోగ కళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి తగిన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు, త్వరలో ఒక కమిటీని వేసి ఆ కమిటీ ద్వారా సూచనలు తీసుకొని ఉద్యోగాలు వచ్చేలా చేస్తానని ఆయన అన్నారు, కళాకారుల ఉపాధి కోసం ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని ఆయన హామీ ఇచ్చారు, ప్రపంచ చరిత్రలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ఎంతో ఖ్యాతి ఉందని, తెలంగాణ ఉద్యమం గొప్ప త్యాగధనుల ఉద్యమం అని ఆ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కవులు కళాకారులను కాపాడుకునే బాధ్యత ప్రభుత్వాలదని కావున త్వరలో కళాకారుల గురించి ప్రభుత్వంతో చర్చించి సానుకూల స్పందన వచ్చేలా చేస్తానని తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ అన్నారు, ఓయూ జేఏసీ నేత కవి గాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులు ఉద్యోగాలు కావాలని కోరటం ప్రజాస్వామిక హక్కుని, నిరుద్యోగ కళాకారుల సంఘం తరపున 720 మంది లిస్టును ప్రభుత్వానికి పంపించడం జరిగిందని వారికి ఉద్యోగాలు కల్పించి న్యాయం చేయాలని మంత్రిని కోరారు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు, కవి రచయిత ఉద్యమ నేత నేర్పాల కిషోర్ మాట్లాడుతూ, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలుగా నిరుద్యోగులకు అన్యాయం చేసిందని ఇగో అగో అని ఆశ చూపిస్తూ వారి జీవితాలతో ఆడుకుందని ఆవేదన వ్యక్తం చేశారు, టిపిసిసి సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి పాటనై ఆటనై జీవిస్తున్నానని, కాంగ్రెస్ పార్టీకి తప్ప ఏ పార్టీకి పాట పాడలేదని, కళాకారుల జీవనస్థితిగతుల గురించి మంత్రికి విన్నవించారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేతలు అనుమోజు వెంకటేష్ నకరికంటి కిరణ్, వివిధ ప్రజా సంఘాల నేతలు కవులు రచయితలు మరియు గజవెల్లి ప్రతాప్, పందిరి సైదులు, నకరికంటి చిరంజీవి, కొండ్ర కుమార్, పేరాల యాదగిరి, గ్యార యాకయ్య, సందమల్ల నరేష్, మట్టెడ కవిత, వరంగల్ రవి, పుష్ప, నర్మదా, శారద, శ్రీనివాస్ యాదవ్, పెన్నింటి దాసు, బాలు, సలీం,పుష్పలత, హైమద్, చిట్టిబాబు, సంపత్, పాట మహేష్,రాజశ్రీ, మెదక్ సత్తన్న,గోనెల సమ్మయ్య,ఎర్రవల్లి శ్రీనివాస్, ప్రసాద్, ఖమ్మం ఫక్రుద్దీన్, వెంకటేశ్వరరావు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

- పత్రికలు ప్రజలందరికీ వారధిగా నిలవాలి
- చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వామి



మొయినాబాద్ జనవరి 11( ప్రజా జ్యోతి )

పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని. చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరజన్ స్వామి అన్నారు. శనివారం రంగరాజన్ స్వామి చేతుల మీదుగా ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రంగరాజన్ స్వామి మాట్లాడుతూ... నిజాలను నిర్భయంగా వ్రాస్తు తనదైన శైలిలో దూసుకెళ్తున్న ప్రజా జ్యోతి దినపత్రికకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైనదని, ప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు పత్రికల్లో వార్తా కథనాలు ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఘనత పత్రికలకే దక్కుతుందన్నారు.సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను, ప్రజా సమస్యలను కళ్ళకు కట్టినట్లుగా ప్రజా జ్యోతి తెలుగు దినపత్రిక కథనాలను ప్రచురిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్. సందీప్. రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్. అభిలాష్ యాదవ్. పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

- చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్



చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):

నిషేధిత చైనా మాంజా విక్రయించిన వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కిరాణా దుకాణాలను తనిఖీ చేశారు. మూడు దుకాణాలలో నిషేధించిన చైనా మాంజా దొరకడంతో దుకాణ యజమానులపై కేసు నమోదు చేశారు. వారి వద్ద ఉన్న మాంజాను స్వాధీనం చేసుకున్నారు.ప్రభుత్వం నిషేధించిన మాంజాను అమ్ముతున్నట్లు తమ దృష్టికి వస్తే సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. నిషేధిత మాంజ అమ్మిన రాఘవేంద్ర బుక్ స్టాల్ అత్తిలి ప్రశాంత్ రెడ్డి జై భవాని కిరాణా స్టోర్ బాస యాదగిరి, లక్ష్మి కిరాణా స్టోర్ పట్లోళ్ల నరసింహారెడ్డి లపై కేసు నమోదు చేశారు. ఈ మాంజాతో మనుషులకు పక్షులకు ప్రమాదం ఉందని తెలిపారు. ఇకపై చైనా మాంజాను విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని సిఐ హెచ్చరించారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఏటా బాలానగర్ లో ముగ్గుల పోటీలు

**- మురిపించే ముత్యాల ముగ్గులు వేసి బహుమతులు గెలుచుకోండి**

**బాలానగర్, జనవరి 11 (ప్రజా జ్యోతి) :**



కూకట్ పల్లి నియోజకవర్గం స్టాండింగ్ కమిటీ సభ్యులు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు సాయంత్రం 4:00 గంటల నుండి బాలానగర్ దుర్గామాత గుడి ఎదురు రోడ్డు నుండి గడ్డి చేను వరకు భారీ ఏర్పాట్లతో ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించ బడుతుందని, కావున ఆసక్తి ఉన్న మహిళలు తమ పేరును ముందుగానే నమోదు చేసుకుని ముగ్గుల పోటీలో పాల్గొని మీ సృజనాత్మకతను ప్రదర్శించి బహుమతులు సొంతం చేసుకోవాలని కోరారు. వివరాలకు బాలానగర్ కార్పొరేటర్ కార్యాలయం లేదా ఈ 7386585979 నెంబర్ కు ఫోన్ చేసి మీ యొక్క పేరును ముందుగానే నమోదు చేసుకోగలరని సూచించారు.

## నేడు చేవెళ్లలో వివేకానంద జయంతి వేడుకలు

**చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):**



స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా నేడు చేవెళ్ల గ్రామంలోని వివేకానంద విగ్రహం వద్ద ఉదయం 10:30 గంటలకు జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని చేవెళ్ల మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి పిసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద యువతకు మార్గ దర్శకులని అన్నారు. నేటి యువత వివేకాన ందని ప్రసంగా లు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. అన్ని మతాలు ఒకటే అని బోధించి ఐక్యంగా ఉండాలని చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేక నంద అని అన్నారు. వివేకానంద జయంతి కార్యక్రమంలో యువకులు మేధావులు గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వేయి గొంతులు లక్ష డప్పుల మహాప్రదర్శనకు ఊరూరా కదలాలి

**- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య నాయకుల సమావేశం**

**యాచారం, జనవరి 11 (ప్రజాజ్యోతి):**



మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షు లు మూలి మహేష్ ఆధ్వర్యం లో మండల కేంద్రంలో శని వారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ముఖ్య నాయ కుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో నియోజకవర్గ కో ఇన్చార్జి సిద్దాపురం శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకై ఫిబ్రవరి 7న హైదరాబాద్లో నిర్వహించే తలపెట్టిన వేయి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శనకు ఇప్పటినుంచే గ్రామాల్లో మాదిగలందరూ అసంఖ్యాకంగా పాల్గొనేలా అవగాహన కల్పిస్తున్నా మని అన్నారు. ఈనెల 16 నుంచి జన సమీకరణతో పాటు ఊరూరా వేల గొంతులు లక్ష డప్పులు సమీకరించేందుకు కార్యాచరణను రూపొందించామని ఇందుకు సంబంధించిన రూట్ మ్యాప్ ని సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు బోడ ముత్యాలు, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మస్కు యాదయ్య, ఉపాధ్యక్షులు కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించి క్రీడల్లో రాణించాలి

**- ఆల్మైటి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటేష్**

**- ఫౌండేషన్ సహకారం.. క్రీడా దుస్తులు పంపిణీ**

**- దుస్తులు అందజేసిన మాజీ ఉపసర్పంచ్ విజయ్**

**యాచారం, జనవరి 11 (ప్రజాజ్యోతి)**



ఏటా కొనసాగుతున్న క్రీడోత్సవాలతో క్రీడాకారుల్లో క్రీడోత్సాహం మరింత మరింత రెట్టింపు కావాలని టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు, ఆల్మైటీ ఫౌండేషన్ అధ్యక్షులు అంగోత్ వెంకటేష్ అన్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో శనివారం తక్కల్లపల్లి తండాలో కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులకు వెంకటేష్ సహకారంతో క్రీడా దుస్తుల్ని స్పాన్సర్ చేశారు. వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ విజయ నాయక్ పాల్గొన్న మూడు జట్లకు గాను 52 మంది యువ క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. అనంతరం ఇరువురు మాట్లాడారు. క్రీడలు యువత మధ్య స్నేహం, ఐక్యత భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడల వల్ల శరీర సౌష్టవం, దేహదారుఢ్యం దృఢంగా ఉంటుందన్నారు. క్రీడల్లో నిరంతర పట్టుదల, సాధనయే విజయ తీరాలకు చేరుస్తాయని క్రీడా నైపుణ్యాలను ప్రదర్శిస్తూనే క్రీడల్లో మరింతగా రాణించాలన్నారు. క్రీడాకారులకు తన సహకారం వెన్నంటే ఉంటుందని వెంకటేష్ అన్నారు. దుస్తుల పంపిణీలో క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాల దాడి పిరికి పందలచర్య

**- అసమర్ధ పాలనపై ప్రశ్నిస్తే దాడులకు తేగబడతారా**

**- దాడిని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకుడు పృథ్వి**

**చేవెళ్ల జనవరి 11(ప్రజా జ్యోతి):**



కాంగ్రెస్ అసమర్ధత పాలనపై ప్రశ్నిస్తే దాడులకు తెగబడటం పిరికి పందల చర్య అని బిఆర్ఎస్ నాయకులు పృథ్వి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పృథ్వి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనను ప్రశ్నిస్తే దాడులకు చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాదు కానీ దాడులు చేయడం అలవాటుగా మారిందన్నారు. భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి యాజాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశం అనంతరం కాంగ్రెస్ గుండాలు గుంపులుగా వచ్చి కార్యాలయంపై దాడి చేసి పర్నిచర్ ధ్వంసం చేశారని అక్కడే ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలపై కూడా దాడి చేశారన్నారు. అధికారం ఉందని ఎగబడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకుల సహనాన్ని పరీక్షించోదని హెచ్చరించారు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామన్నారు.

# ఘనంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 6వ వార్షికోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, డిఆర్డిఓ శాస్త్రవేత్త డా.యోగేష్ కె.వర్మ**

**- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

**ఘట్కేసర్, జనవరి 11 (ప్రజా జ్యోతి) :**




మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆరవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, డిఆర్డిఓ శాస్త్రవేత్త డా.యోగేష్ కె.వర్మ, ఆర్ఎఫ్ సీకర్స్ ల్యాబొరేటరీలో డివిజన్ అధిపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, సమాజ సేవా దృక్పథం పెంపొందించడానికి డిపిఎస్ ఘట్కేసర్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ప్రణాళిక బద్ధంగా చదివితే భవిష్యత్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని పేర్కొన్నారు. డాక్టర్ యోగేష్ కె. వర్మ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలో యువత ఉత్సాహాన్ని గుర్తించడం, విద్యా రంగంలో వారి పాత్రను వివరించారు. డిపిఎస్ చైర్మన్ రాఘవేంద్ర రెడ్డి మచ్చ మాట్లాడుతూ చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయి. ఈ వేడుకలో ముఖ్య ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు ప్రదర్శించిన తెలంగాణ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే నృత్యం, కార్యక్రమ ముగింపు నృత్యం, ఇది సమాజానికి సందేశమిచ్చేలా రూపొందించబడి, విద్యార్థుల నైపుణ్యాలు, కృషి ప్రస్ఫుటంగా కనిపించాయి. విద్యార్థుల విద్య, క్రీడా, ఇతర రంగాలలో ప్రదర్శించిన ప్రతిభకు అవార్డులను ప్రదానం చేశారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, డాక్టర్ యోగేష్ కె.వర్మ, రాఘవేంద్ర రెడ్డి మచ్చ, ప్రిన్సిపాల్ నీతు గుప్తా పూరి విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ వారికి ఉత్తమ భవిష్యత్కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎస్ చైర్మన్ రాఘవేంద్ర రెడ్డి మచ్చ, డైరెక్టర్లు విజయపాల్ రెడ్డి, రాధికా రెడ్డి, పాలక మండలి సభ్యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న త్యాగం, ధైర్యం స్ఫూర్తిదాయకం

- కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్
- కలెక్టరేట్లో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలు

**యాచారం, జనవరి 11 (ప్రజాజ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీనవర్గాల ప్రభుత్వమని నిరంతరం వెనుకబడిన కులాల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ అన్నారు. కలెక్టరేట్లో శనివారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారులు నిర్వహించిన వడ్డే ఓబన్న 218వ జయంతి ఉత్సవాల్లో సుధాకర్ పాల్గొన్నారు. నాడు దేశ స్వాతంత్ర్య పోరాటంలో వడ్డె ఓబన్న ముఖ్య భూమికను పోషించారని బ్రిటిష్ వారి ఆధిపత్యాన్ని ప్రతిఘటించి బ్రిటిష్ వారితో వీరోచిత పోరాటాలు ఎన్నో చేసి ప్రజల పక్షాన నిలబడి వారికీ ఉద్యమ స్ఫూర్తి, ధైర్యాన్ని నింపిన తీరు కొనియాడదగినదన్నారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని ఆయన జీవితం అందరికీ ఆదర్శమన్నారు. ఓబన్న చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపర్చాలని కోరారు. వడ్డే ఓబన్న



జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆయన త్యాగం, ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీల కుల గణనలో బీసీలకు న్యాయం చేకూరుతున్నదని అన్నారు. వడ్డెర్లందరూ హక్కుల సాధనకై సంఘటితమై ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారులు కేశరామ్ , మాధవరెడ్డి పల్లపు రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుప్పల వెంకటేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ పట్నం మహేందర్ రెడ్డి శంకుస్థాపన

**ఘట్కేసర్, జనవరి 11 (ప్రజా జ్యోతి) :**

మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అధ్యక్షతన శనివారం ఎమ్మెల్సీ ప్రభుత్వ చీఫ్విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి, టీపీసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా 18 వార్డుల్లో రూ.2 కోట్ల 20 లక్షల నిధులతో సీసీ, బిటి రోడ్లకు, భూగర్భ డ్రైనేజీల కు, స్మశాన వాటికలకు, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రతి నిమిషం తన వంతు కృషి తప్పనిసరిగా ఉంటుందని, గత 5 సంవత్సరాల నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అందుకు సహకరించిన సహకరించిన ప్రజలకు, నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, మున్సిపాల్ అధికారులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్గా, బొక్క సంగీత ప్రభాకర్ రెడ్డి, బందరు ఆంజనేయులు గౌడ్గా, కొమ్మిడి అనురాధ రాఘవ రెడ్డి, నస్రీన్ సుల్తానా, సల్లూరి నాగజ్యోతి నర్సింగ్ రావు, బర్ల శశికల దేవేందర్ ముదిరాజ్గా, కడుపోలా మల్లేష్గా, మేకల పద్మారావు, షేక్ జహంగీర్, బందారు వసంత శ్రీనివాస్ గౌడ్, బత్తుల నరేష్ యాదవ్, బేతల నర్సింగ్ రావు, కూతడి రవీందర్గా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ



ముదిరాజ్, మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు కొంతం అంజి రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు రఫిక్, ఉపాధ్యక్షుడు కోరుబోతు నాగరాజు ముదిరాజ్, ప్రభాకర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం మైనార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ అష్రఫ్ అలీ, మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్, వెంకట రమణ, మాజీ ఎంపీటీసీ చిలుకూరి గోపాల్ రెడ్డి, రమేష్, సీనియర్ నాయకులు కేశవపట్నం ఆంజనేయులు పంతులు, శశిధర్, నాయకులు మల్లేష్ యాదవ్, వేముల పరమేష్ గౌడ్, యాదగిరి, శివయ్య, ప్రభాకర్ రెడ్డి, కడుపోల్ల రాజు, సత్తి రెడ్డి, సాయి చరణ్, ఫాయుమ్, తోక రాజు, కడుపోల్ల మధు, శంకర్, బాలరాజు, ఆంజనేయులు , కేస్కార్ ముదిరాజ్, సునీల్ కుమార్, టింకూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి కృషి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

- కురుమూర్తి గిరి ప్రదక్షిణ ప్రారంభం

**అడ్డాకుల. జనవరి 11 (ప్రజా జ్యోతి)**



పేదల తిరుపతిగా పేరుగాంచిన కురుమూర్తి దేవస్థానం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం కురుమూర్తి స్వామి దేవస్థానం వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కురుమూర్తి గుట్ట వద్ద నిర్వహించిన గిరి ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కురుమూర్తి గిరి ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. గత 70 సంవత్సరాలలో కురుమూర్తి క్షేత్రానికి ఏ ముఖ్యమంత్రి రాలేదని, కురుమూర్తి స్వామి దర్శనానికి వృద్ధులు, వికలాంగులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మించాలని గౌరవ ముఖ్యమంత్రిని కోరడంతో మన పాలమూరు ముద్దుబిడ్డ, కురుమూర్తి క్షేత్రానికి దర్శనానికి రావడంతో పాటు, ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి 110 కోట్లు మంజూరు చేసి, కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. దేవాలయ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపమని చెప్పడంతో భక్తుల సౌకర్యార్థం కళ్యాణమండపం, కాటేజెస్, తదితర అభివృద్ధి పనులు చేపట్టాలంటూ 66 కోట్లతో ప్రతిపాదనలు కలెక్టర్ గారికి పంపించడం జరిగిందని తెలియజేశారు. కురుమూర్తి గిరి ప్రదర్శన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి, మహబూబ్నగర్ మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి, కురుమూర్తి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## జనవికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**చిన్నకోడూర్ ,జనవరి 11 (ప్రజా జ్యోతి):**



మండల పరిధి కిష్టాపూర్ గ్రామంలోని జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు శనివారం రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా జన వికాస ప్రతినిధి సుజాత మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి హాస్పిటల్ సౌజన్యం తోను ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి.100 మందికి గను కంటి అద్దాలు మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కవిత, పంచాయతీ కార్యదర్శి, కారోబరి అన్నందాస్ విఠల్ ,బాలవికాస ప్రతినిధులు అన్నమీరి, లక్ష్మీ,సరిత తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం అనర్థదాయకం..

- మద్యం తాగి వాహనం నడపవద్దు
- రోడ్డు భద్రతా వారోత్సవాలు ప్రారంభం
- డియస్పి శ్రీనివాస్



**పరిగి, జనవరి 10 (ప్రజాజ్యోతి):**

భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని పరిగి డిఎస్పి శ్రీనివాస్ అన్నారు. రోడ్డు భద్రతా ఉత్సవాలను పురస్కరించుకొని పరిగి పట్టణములో జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి ఆదేశం మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం గ్లోబల్ జూనియర్ కాలేజి నుండి మున్సిఫ్ కోర్టు వరకు విద్యార్థులతో ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా డియస్పి శ్రీనివాస్ మాట్లాడుతూ వాహనదారులు బయటకు వెళ్లేటప్పుడు, కుటుంబ సభ్యులు తమ కోసం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని, మద్యం తాగి వాహనం నడపవద్దని అన్నారు. ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు వాహనాలను లైసెన్స్ లేకుండా నడపరాదనికి, మైనర్లు వాహనాలు నడిపినచో చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్ సంతోష్ కుమార్, గ్లోబల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ముజిబుర్ రెహ్మాన్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అది మావోల లేఖ కాదు.. గిట్టని వారి పని

**జడ్చర్ల : జనవరి 11 (ప్రజా జ్యోతి)**

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిపై మావోయిస్టుల పేరిట వచ్చిన లేఖలో ఎలాంటి వాస్తవం లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్పష్టం చేసారు. అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందు చేసిన పాదయాత్రలో ఏ హామీలైతే ఇచ్చారో ఆ హామీలను నెరవేర్చుకొనే దిశగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నారని, ఇది చూసి ఆయనంటే గిట్టనివారే మావోయిస్టుల పేరుతో ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డారని అనుమానం వ్యక్తం చేసారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదిమి శివకుమార్, నిత్యానందం, అశోక్ యాదవ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగానే శివకుమార్ మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో అభివృద్ధి, అవినీతి నియంత్రణే ధ్యేయంగా అనిరుధ్ రెడ్డి పని చేస్తున్నారని చెప్పారు. భూకబ్జాలకు పాల్పడుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్న వారిని ఎమ్మెల్యే అణిచివేసారని, అవినీతికి పాల్పడింది తన బంధువులైనా ఎవరినీ వదిలిపెట్టకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు తావివ్వని నిఖార్సైన వ్యక్తి అనిరుధ్ రెడ్డి అని పేర్కొన్నారు.అలాంటి వ్యక్తిపై బురద చల్లాలనే ఉద్దేశ్యంతో ఉన్న వ్యక్తులో, పార్టీలో ఇలాంటి పని చేసి ఉంటాయని అనుమానం వ్యక్తం చేసారు. నిత్యానందం మాట్లాడుతూ, రంగారెడ్డిగూడలో మావోయిస్టుల పేరిట ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వేసిన లేఖ మావోల పని కాదని, ఇది ఎమ్మెల్యే అంటే గిట్టనివారు చేసిన పని అని అభిప్రాయపడ్డారు. ఆ లేఖలో కేవలం రంగారెడ్డి గూడ గ్రామానికి సంబంధించిన అంశాలను మాత్రమే రాయడం, ఆ గ్రామానికి చెందిన ఎమ్మెల్యే అనుచరులను గురించి మాత్రమే ప్రస్తావించడం తమ అనుమానానికి కారణమని తెలిపారు. అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే కాకముందు చేసిన పాదయాత్రలో ఏ హామీలనైతే ఇచ్చారో, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆ హామీలన్నింటినీ నెరవేర్చే విధంగా పని చేస్తున్నారని అభిప్రాయపడ్డారు. పాదయాత్రలో చెప్పిన విధంగానే నియోజకవర్గంలోని 28వేల మంది విద్యార్థులకు ఉచితంగా బాటా బూట్లను పంపిణీ చేసారని, తాను పాదయాత్ర చేసిన సమయంలో రహదారుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని గమనించి ఆ రోడ్ల అభివృద్ధి కోసం రూ.100 కోట్లకు పైగా నిధులను తీసుకొచ్చారని, ప్రస్తుతం ఆ రోడ్ల పనులన్నీ పురోగతిలో ఉన్నాయని గుర్తు చేసారు. ఒక్క ఏడాది కాలంలోనే జడ్చర్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఏ ఎమ్మెల్యే తీసుకురానన్ని నిధులను తీసుకువచ్చారని నిత్యానందం చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా మావోల పేరుతో లేఖ రావడం అనుమానాస్పదంగా ఉందని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎన్నో అక్రమాలు జరిగినప్పుడు రాని మావోల లేఖ ఇప్పుడు ఎలా వస్తుందని పేర్కొన్నారు. ఈ లేఖ విషయంగా పోలీస్ డిపార్ట్ మెంట్ కూడా సీరియస్ గా ఉందని రెండు, మూడు రోజుల్లోనే దీని వెనకున్న వ్యక్తులు ఎవరో తెలుస్తుందని చెప్పారు. అశోక్ యాదవ్ మాట్లాడుతూ, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అంటే గిట్టనివారే మావోల పేరుతో ఆయనపై దుష్ప్రచారం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యేను బద్నాం చేయలనే ఉద్దేశ్యంతోనే ఇలా చేస్తున్నారని, ఇది రాజకీయంగా ఆయనను ఎదుర్కోలేని వ్యక్తుల పన్నాగమేనని అభిప్రాయపడ్డారు. అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత జడ్చర్లలో భూములు కొనలేదని, పైగా ఉన్న భూములు కూడా అమ్ముకున్నారని చెప్పారు. రంగారెడ్డిగూడ దేవుని మాన్యాలను కాపాడింది కూడా అనిరుధ్ రెడ్డేనని అన్నారు. అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలను తీసుకొస్తున్న ఎమ్మెల్యేపై బురదచల్లే ప్రయత్నం తగదని హితవు చెప్పారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ తంగెళ్ల జ్యోతి, జడ్చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూర్ల వెంకటయ్య, మిడ్జిల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్కా వెంకటేశం, రాజుగౌడ్, ఖాజా, నర్సింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఇస్తానని నిర్మాణంలో భాగస్వామ్యం అవుతారని తెలిపారు. త్రాగునీరు మిషన్ భగీరథ ద్వారా అందిస్తామని నియోజకవర్గంలో ఒక్క బిందె కూడా బయటకు వచ్చి నిరసనలు ఉండకూడదని గత సంవత్సరం మాదిరిగానే మంచినీటి సమస్య లేకుండా ప్రణాళికలు రూపొందించి అందిస్తామని వెల్లడించారు. ఆరోగ్యానికి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ముంపు గ్రామాల సమస్యలు స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గౌరవెల్లి మిడ్ మానేరు మల్లన్న సాగర్ కు సంబంధించిన కేసులు ఎత్తివేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నామని అన్నారు. నాతోపాటు ముఖ్యమంత్రి మీద కూడా కేసులు ఉన్నాయని తెలిపారు. మహిళలకు ఆర్థిక వృద్ధి సాధించడానికి ఇంట్లో కూర్చొని చేసే పనులు ఉన్నాయని పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి ఆసక్తి ఉన్నవారు శిక్షణ తీసుకోవాలని అలాగే పలు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రెడ్డి కాలనీ కమ్యూనిటీ హాల్ కు సంబంధించి ఇప్పటికే పట్టణంలో 45 లక్షలతో నిర్మించాం అన్నారు. ఇంటి పర్మిషన్ సమస్య లేకుండా చూసుకుంటామని, టాక్స్ రావాలి, ఆదాయం రావాలి, హక్కు రావాలి అన్నారు. ప్రభుత్వం నిబంధనలో ఉండాలని కోరుకుంటున్నట్లు మున్సిపల్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని అన్నారు. పట్టణంలోని ఎల్లమ్మ చెరువు వద్ద 45 లక్షలతో మైనార్టీలకు షాదీ ఖానా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. షాదీ ఖానాల కోసం గత శాసనసభ్యులు కోటి రూపాయలు ఇచ్చి ఎకరం స్థలం కేటాయించారని దాని పనులు కొనసాగుతున్నాయని ఆ భవనం పూర్తిచేసి అన్ని రకాలుగా వాడుకుంటామని మైనారిటీలు చెప్పడంతో మరో 45 లక్షలు కేటాయించడం జరిగిందని పూర్తిచేసే బాధ్యత నాది అని అన్నారు. గతంలో పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు వేములవాడ సిరిసిల్ల జమ్మికుంట హుస్నాబాద్ ప్రాంతాలలో మాజీద్ ల అభివృద్ధికి 5 లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కరీంనగర్ ఉర్దూ భవన్ లో గతంలో 50 లక్షలు కేటాయించడం జరిగిందని ఆ తర్వాత ఎవరు రూపాయి కేటాయించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని భవనాలు మాత్రమే కాదని విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి తగిన చర్యలు చేపడుతున్నట్లు




వెల్లడించారు. గత రెండు రోజుల క్రితమే మైనార్టీ వెల్ఫేర్ స్కూల్ సందర్శించామన్నారు. ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పరిష్కారం చేసే బాధ్యత నాది అని అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద 35 లక్షల తో హమాలీ సంఘం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని పైన కూడా నిర్మాణానికి మంజూరు చేసే బాధ్యత నాది అని అన్నారు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తలు అని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రిగా, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న హుస్నాబాద్ ప్రజలు స్వేచ్ఛగా కలవవచ్చని తెలిపారు. హమాలీలు ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అందరికీ హెల్త్ చెకప్ చేపించాలని ఏ మందులు అవసరం ఉన్న ఫ్రీగా ఇస్తామని తెలిపారు. హమాలీ పిల్లలను మంచిగా చదివించాలని అప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా గురుకులాల్లో చదివించుకోవచ్చని మంచి విద్యతోపాటు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. అనంతరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముగ్గుల పోటీల కార్యక్రమంలో భాగంగా మహిళలు వేసిన భిన్నమైన ముగ్గులను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ లింగమూర్తి, సింగల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్మన్ అయిలేని అనిత, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో రవీందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.